# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో యాసంగి...

2లో...

-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ సా॥ 06 : 38

సహర్ ఉ॥ 04 : 55




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 29, మార్చి 2024 | 16 పేజీలు




వివరాలు 2 లో..



# భౌ భౌ..

- గర్జిస్తున్న గ్రామ సింహాలు
- బయటకు వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు
- ఎండ వేడితో శునకాల్లో 'సమ్మర్ స్ట్రెస్'
- వీధి కుక్కలకు కరువైన నీళ్లు, నీడ
- గ్రామ, పట్టణాల్లో కనిపించని నీటితొట్లు
- కుక్కల నియంత్రణలో బల్దియాకు కరువైన చిత్తశుద్ధి


**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** గ్రామ సింహాలు గర్జిస్తున్నాయి. దారిని పోయే వారిని కరుస్తూ కండలు పీకేస్తున్నాయి. జిల్లాలో ప్రతినెలా 200 మందికిపైగా కుక్కకాటుకు గురైన బాధితులు ఆస్పత్రులకు వస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. పట్టణాలు, మునిసిపాలిటీలు, పంచాయతీల్లో అధికారులు వీధి కుక్కల నియంత్రణకు గాలికొదిలేశారు. గట్టిగా అడిగితే జీవకారుణ్య సంస్థలు గొడవ చేస్తాయని చెప్పి తప్పించుకుంటున్నారు.

**బయటకు వెళ్లాలంటే బయం..**

వరంగల్ పట్టణంలో పాటు గ్రామాల్లో రాత్రి వేళల్లో

- వాగులు, వంకలు వదలని అక్రమార్కులు
- నామమాత్రంగా వ్యవహరిస్తున్న అధికారులు
- అక్రమంగా డంపు చేసుకుంటున్న వ్యాపారులు

8 పేజీ



# ఇసుక దోపీడీకి..... అడ్డేది..?

**ప్రభాతవార్త-పరకాల:** ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా కొన సాగుతోంది. వాగులు వంకలు వదలకుండా అక్రమార్కులు యథేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. పరకాల చలివాగు నుంచి ఇసుక దోపిడికి పాల్పడుతున్నారు. తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత అన్నట్టు వాగులు వంకలను కూడా వదలడం లేదు. సులభంగా డబ్బులు సంపాదించుకోవడం కోసం ఇసుక దోపీడీకి పాల్పడుతున్నారు. పట్టణ శివారుల్లో జనసంచారం లేకుండా ఉండే ప్రాంతాల్లో ఇసుకను నిల్వ చేస్తున్నారు. ఇక్కడ నిల్వ చేసుకున్న ఇసుక అర్థరాత్రి మధ్య ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. నంబర్‌ప్లేట్లు లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహనానికి నంబర్ ప్లేట్ లేకుంటేనే పోలీసులు ఆపి జరిమానా విధిస్తారు. కార్డన్ సెర్చ్‌లు నిర్వహించిన సమయంలోనూ రిజిస్ట్రేషన్ లేని వాహనాలుంటే వాటిని అక్కడికక్కడే సీజ్

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



2 లో..

**ఎన్నికల బరి నుంచి తప్పుకున్న కావ్య**

- యూటర్న్ తీసుకున్న కడియం..
- వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో..?
- రసవత్తరంగా వరంగల్ రాజకీయం

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. వరంగల్ లోక్‌సభ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు కడియం కావ్య ప్రకటించింది. ఈ మేరకు గురువారం రాత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రూపంలో తెలియజేసింది. ఈ లేఖలో బీఆర్ఎస్‌పై సంచలన ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్‌పై అవినీతి, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ కుంభకోణం కేసులతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోయిందని

-కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేస్తున్న రైతులు



# తగ్గిపోయిన మిర్చి ధర

16 పేజీలో

**వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:-** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధర తగ్గిపోయింది. రేటు తగ్గి పోవడంతో రైతులు తెచ్చిన కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేస్తున్నరు. గురువారము మిర్చి రేట్లు క్వీం టా ధర కింది విధంగా నమోదు అయ్యాయి. తేజ మిర్చి కొత్త రకం 18,500, 341 రకం, మిర్చి 17,000, వండర్ హాట్ కొత్త మిర్చి రకం

# ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలి

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

16 పేజీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఎన్నికల విధులను సంబంధిత నోడల్ అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో అవగాహన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్

# తాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలి

**మహబూబాబాద్,మార్చి28,ప్రభాతవార్త** వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్



జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16 పేజీలో

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి :

2023-24 సంవత్సరంలో ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులు ధాన్యం కొనుగోళ్లను చేపట్టే మహిళా సమాఖ్య సంఘాల ప్రతినిధులు, ధాన్యంతరలించేందుకు సంబంధించిన లారీ ఓనర్ల సంఘం, రైస్‌మిల్లర్లతో సన్నాహక సమావేశాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదిన జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై శిక్షణ కార్యక్రమం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏప్రిల్, మే నెలల్లో అన్ని చోట్లా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సదుపాయం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ ఉండేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 146 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టనున్నట్లు



తెలిపారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఏ రోజు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అదే రోజు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, డీఆర్డీవో నాగపద్మజ, పౌరసరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి రవీందర్‌సింగ్, ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏసీపీఎస్‌వో నరసింహరావు, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాబోయ్..భౌభౌ

మొదటి పేజీ తరువాయి :

శునకాలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఒంటరిగా ఎవరైన వెళ్తే ఆరుస్తూ వెంబడించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. సాయంత్రం పాఠశాలలు. రాత్రి వేళలో ట్యూషన్ నుంచి పిలల్ని తీసుకువాలంటే భయం కలుగుతోందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కుక్కలు వెంబడించడంతో ద్విచక్ర వాహనలపై వెళ్తున్నవారు అదుపుతప్పి కిందపడిన సంఘటనలు ఉన్నాయి. అలాగే హనుమకొండ మచిలీబజార్‌లో బుధవారం ఇంటి అరుగుపై ఆడుకుంటున్న బాలుడిని కుక్క విపరీతంగా కరించింది. గాయపడిన బాలుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

**ఎండ వేడిమితో..**

మనుషుల శరీరం ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉంటాయి. వాతావరణ ఉష్ణోగ్రతలు వేసవిలో పెరిగితే దానికి అనుగుణంగా పెరిగే శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు చెమట పడుతుంది. చలి, ఎండల నుంచి రక్షించేందుకు మనషులకు అనేక అవకాశాలు ఉన్నాయి. కానీ, జంతువులకు లేవు. దీంతో ఉష్ణోగ్రత మార్పులకు అనుగుణంగా జంతువుల స్పందన ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగిన సందర్భాల్లో కుక్కలు, కోతుల ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు కనిపిస్తాయి. ఈ పరిణామాన్ని పశువైద్యులు సమ్మర్ స్ట్రైన్‌గా తెలుపుతారు. అయితే మిగిలిన జంతువులతో పోల్చిస్తే కుక్కలకు మనుషులతో ఎక్కువ మచ్చిక కావడంతో వీటి ప్రవర్తనలో వచ్చే మార్పుల ప్రభావం ప్రజలపై కనిపిస్తుంది.

**జాడలేని నీటితొట్లు..**

ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటే కుక్కలు ఒత్తిడికి లోనవుతాయి. ఈ సమయంలో ఎవరైనా వాటిని ఆటపట్టిస్తే అవి వెంటనే దాడి చేస్తాయి. అయితే తాగునీటిని అందుబాటులో ఉంచడం ద్వారా కొంతమేరకు ఈ సమస్యను అదుపులోనికి తేవచ్చు. గతంలో వీధి కుక్కలతో పాటు పశువులకు తాగు నీరు అందించేందుకు గ్రామ, పట్టణాల్లో నీటితొట్లు ఉండేవి. కానీ, గత కొనేళ్లుగా నీటి తొట్ల నిర్వహణ జాడేలేవు. అలాగే సమ్మర్ స్ట్రేస్ గురైన కుక్కలు బలహీనంగా ఉండే చిన్న పిల్లలను లక్ష్యంగా చేసుకుని ఎక్కువగా దాడులు చేస్తాయని డాక్టర్లు తెలుపుతున్నారు. కాబట్టి వేసవిలో కుక్కలు ఎక్కువగా సంచరించే చోట చిన్నారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

**డాగ్ హౌజ్‌ల నిర్మాణమే పరిష్కారం..**

వరంగల్ నగరంలో డాగ్ ఫ్రీ సిటీ కావాలంటే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యాలు సాధించాలి. నగరంలో 66 డివిజన్లలో 40వేలకు పైగానే శునకాలు ఉంటాయనే అంచనా. ప్రతీ రోజు పదుతున్న కుక్కలు 10 నుంచి 15 మాత్రమే. డాగ్ హౌజ్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ప్రతి రోజు 12కు మించి జరగడం లేదు. కానీ. నగరంలో శునకాల లెక్కల అంచన మేరకు ప్రతీ రోజు 100పైగా కుని జరగాలి. నగరంలో నలువైపుల డాగ్ హౌజ్‌ల నిర్మాణమే పరిష్కారం మార్గం. అలాగే ఒక్క చింతగట్టులో మాత్రమే డాగ్ హౌజ్ ఉంది. దీంతో ఆపరేషన్ల సంఖ్య తక్కువ కావడం, సంవత్సరంలో కుక్కల సంఖ్య పెరగడంతో నగరంలో కుక్కల సమస్య పరిష్కారం కావడం లేదు.

**ఏం చేయాలి..**

గ్రామాలు. పట్టణాలు, మునిసిపాలిటీల్లో కుక్కలను పట్టి ప్రత్యేక వాహనాల్లో దూరప్రాంతాలకు తరలించాలి. చాలా ప్రాంతాల్లో పొలిమేరల్లో వదిలేయడం వల్ల తిరిగి వచ్చేస్తున్నారు.

కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు పక్కాగా జరిగేలే చర్యలు తీసుకోవాలి.కుక్కలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి.కుక్క కాటుకు గురైనప్పుడు వ్యాక్సిన్లు కొంత మేరకు అందుబాటులో ఉంచాలి.మాంసం వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ పారేయకుండా చూడాలి.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి :

దిగజారిపోయిందని తెలిపారు. జిల్లాలోని నాయకుల మధ్య సమన్వయం, సహకారం లేకపోవడం, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించడం పార్టీకి మరింత నష్టం చేస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో తాను పోటీ నుంచి విరమించుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కాగా. కడియం కావ్యకు వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే ఆమె బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారని తెలిసింది. దీంతో వరంగల్‌లో రాజకీయం రసవత్తరంగా మారనుంది.

# పార్లమెంట్ ఎన్నికలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు

## జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైంఖమ్మం, మార్చి28, ప్రభాతవార్త:-

పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పక్కావ్యూహంతో ప్రణాళిక బద్దంగా పకడ్బంది ఏర్పాట్లకు శ్రీకారం చుట్టామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తెలిపారు.గురువారం ఆయన జిల్లాలో విస్తృతంగా వివిధ చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోహరించిన కేంద్ర పోలీస్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్‌పోస్టులు వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రింబవళ్ళ గట్టి నిఘా ఏర్పాటు చేసి పోలీసులు ప్రజలు సహకరించాలని కోరారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# వెంకట్ రెడ్డిని పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :



సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి తండ్రి తుమ్మల బిక్షం రెడ్డి ఇటీవల మరణించాడు. విషయం తెలుసు కున్న మంత్రి సీతక్క బిక్షం రెడ్డి కుటుంబ సభ్యులను గురు వారం పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెంట జిల్లా కాంగ్రెస్ సైదాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలదుగు వెంకట కృష్ణ, చింత క్రాంతి, దాసరి సుధాకర్ మరియు కుటుంబ సభ్యులు తుమ్మల కృష్ణారెడ్డి, తుమ్మల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించిన కమిషనర్

వరంగల్ కార్పోరేషన్, మార్చి 28 ప్రభాతవార్త :



త్వరలో జరగబోవు లోకసభ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచు కుని ఎనుమాములలోని స్ట్రాంగ్ రూమ్‌లోని ఈవీఎంలను ఎఆర్ఓ/బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే గురు వారం క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈసందర్భంగా ఏఆర్ఓ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో వచ్చేనెల 3వ తేదీన మొదటి ర్యాండమైజేషన్ పూరినతచేయడంతో పాటు నాల్గవ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా వేర్‌హౌజ్ గోడౌన్ నుంచి మూడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన వర్ధన్నపేట, నర్సంపేట ఈవీఎంలతోపాటు 106- వరంగల్ తూర్పు నియోజకవర్గానికి రావాల్సిన ఈవీఎంలను భద్ర పరుచు స్ట్రాంగ్ రూమ్ గోడౌన్ నెం.11 స్థితిగతులతోపాటు ఇట్టి ఏరియాలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఫైర్ అలారం, ఫైర్ భద్రత, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, డీటీ సుభాన్, ఆర్ఐ జలపతిరెడ్డి పాల్గొన్నారు.

# హోరాహోరీగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

## వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా జీవన్‌గౌడ్, అహ్మద్ ఖయుమి

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :



వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం హోరాహోరీగా సాగాయి. సాధారణ ఎన్నికలు తలపించే విధంగా ఎన్నికలు జరగడం గమనార్హం. రాత్రి 10.30 గంటల వరకు ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగాయి. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తీగల జీవన్‌గౌడ్ విజయకేతనం ఎగురవేశారు. జీవన్‌కు 254 ఓట్లు రాగా, వై.శ్రీరాఘవరావుకు 179, ఈ. వేణుగోపాల్ రావుకు 73 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడిగా పి.సుదర్శన్ విజయం సాధించాడు. పి.సుదర్శన్‌కు 299 ఓట్లు రాగా, ఎం.జైపాల్‌కు 190 ఓట్లు వచ్చాయి. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ముద్దస్సర్ అహ్మద్ ఖయుమి విజయం సాధించారు. ఖయుమ్‌కు 176 ఓట్లు, జి.శివకు 144, పి.శ్రీనివాస్‌రావుకు 92, పి.రమేష్‌కు 81 ఓట్లు వచ్చాయి. మహిళా జాయింట్ సెక్రటరీగా కె.గోపిక రాణి గెలుపొందారు. గోపిక రాణికి 266, ఆర్.శశిరేఖకు 223 ఓట్లు వచ్చాయి. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జి.వెంకటరమణ విజయం సాధించారు. వెంకటరమణకు 178, ఎస్.శివప్రసాద్‌కు 164, ఎం.దేవేందర్‌కు 159 ఓట్లు పోలైయ్యాయి. లైబ్రరీ సెక్రటరీగా పి.మురళికుమార్ ఘన విజయం సాధించారు. ముళికుమార్‌కు 302 ఓట్లు రాగా, జె.ఉదయ్‌కుమార్‌కు 194 ఓట్లు మాత్రమే వచ్చాయి. హనుమకొండ అధ్యక్ష, కార్యదర్శులుగా మాతంగి రమేష్‌బాబు, లడే రమేష్‌హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాతంగి రమేష్‌బాబు ఎన్నికయారు. ఉపాధ్యక్షుడిగా పోషిని రవీంద్ర, ప్రధాన కార్యదర్శిగా లడే రమేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ జాయింట్ సెక్రటరీగా చిరంజీవి, లైబ్రరీ జాయింట్ సెక్రటరీగా సంపత్ కుమార్, జాయింట్ సెక్రటరీగా మంద విజేందర్ పటేల్, లేడి జాయింట్ సెక్రటరీగా జంగా స్వప్న. కార్యవర్గ సభ్యులుగా రమాదేవి, అచ్యుత్‌కుమార్, రుత్విక్, సుహస్, అనిల్‌లాల్‌నాయక్ విజయం సాధించారు.





# నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీగోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ దివ్య ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ విమాన గోపురం, ధ్వజ శిఖర ప్రతిష్టాపన ఉత్సవాలకు సిద్ధం చేస్తున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి ఈ వేడుకలో పాల్గొని భక్తులకు మంగళాశాసనాలు ఇవ్వనున్నారు. ఆలయ సంప్రోక్షణ ఉత్సవాలు వచ్చే నెల 1 నుండి నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించి ఆనెల 4న విగ్రహప్రతిష్ట చేసి ఆలయాన్ని ప్రారంభించనున్నారు. గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ లింగాల సుధీర్‌రెడ్డి గ్రామంలో గత కొంత కాలంగా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక స్వాంతనను కల్పించే లక్ష్యంతో ఈ గుడి నిర్మాణానికి పూనుకున్నారు. గ్రామంలో విద్య, వైద్యంకు సంబంధించి తన వంతు సాయమందిస్తున్న సుధీర్‌రెడ్డి సబ్‌సెంటర్ నిర్వహణకు పక్కా భవనాన్ని నిర్మించి ఇచ్చారు. అదే విధంగా గ్రామ పాఠశాలలో కూడా భవన నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. సంపాదించిన దాంట్లో సొంతూరుకు కొంత అన్న విధంగా ఓ చక్కని లక్ష్యంతో తన సేవలను విస్తరిస్తున్నారు. వృత్తి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ స్వంత ఊరిపై మమకారంతో చాలా అవస రాలకు స్పందిస్తున్నారనే పేరు తెచ్చు కున్నారు. చిన్నజీయర్‌స్వామి శిష్యుడిగా తన ఆధ్యాత్మిక ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న సుధీర్‌రెడ్డి గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కొరకు సంకల్పం తీసుకున్నారు. రెండేళ్ల కృషి తర్వాత ఆలయం రూపుదిద్దుకోగా విగ్రహ ప్రతిష్ట వేడుకను ఖరారు చేసారు. ఈ సందర్భంగా లింగాల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తన మనసులో ఆలయం నిర్మించాలనే ఆలోచన వచ్చిందే తడవుగా ఖర్చుకు వెరువకుండా నిశ్చయించుకున్నాని, దైవకృపతో, జీయర్‌స్వామి ఆశీసులతో నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి అనుబంధంగా గోశాలను కూడా నిర్మించినట్లు తెలిపారు. ప్రారంభోత్సవ వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి ప్రముఖులను కూడా ఆహ్వానించినట్లు తెలిపారు. చివరిరోజు మహాకుంభ సం ప్రోక్షణ వేడుక సందర్భంగా జీయర్‌స్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఆశిసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవ ఉత్సవాలలో భాగంగా యాజ్ఞికుల ఆధ్వర్యంలో పలు ఆరాధనాలు, హోమాలతో పాటు నాలుగు రోజుల పాటు నిర్వహించనునారని, వేంకటేశ్వరస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.



# తాగునీటి అవసరాల కొరకు ప్రత్యేక చర్యలు

## కేసముద్రంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

*కేసముద్రం, మార్చి 28, ప్రభాతవార్త*

జిల్లాలో ప్రజలు తాగునీటి అవసరాల కొరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ప్రజలు తాగునీటి విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. కేసముద్రం మండలాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించి వివిధ శాఖల కార్యాలయాల పనితీరును పరిశీలించారు. మండలంలో కూడా మంచినీటి సరఫరా విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ పరీక్షల సరళిని పరిశీలించారు. అనంతరం స్థానిక పిహెచ్‌సిని సందర్శించి రికార్డులు తనిఖీ చేసారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది క్షేత్రస్థాయిలో తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పిహెచ్‌సిల్లో, సబ్‌సెంటర్లలో సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఆ తర్వాత తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పనితీరును పరిశీలించారు. ప్రజలకు సత్వర సేవలు అందించాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఇఓ రామారావు, డిపిఓ హరిప్రసాద్, తహసిల్దార్లు దామోదర్, రాజు ఇతర అధకారులు ఉనా న్నరు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## మరొకరికి తీవ్రగాయాలు

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహన ంపై ప్రయాణిస్తున ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకకు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం జరిగింది. నర్సంపేట ప్రాంతానికి చెందిన ఇద్దరు మిత్రులు గొరిమెళ్ల ప్రాంతంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై తిరుగు పయనమైన క్రమంలో మహబూబాబాద్ నుండి వస్తుండగా మండలంలోని మచ్చర్ల వద్ద వారి ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. దీంతో ఇద్దరు వ ్యక్తులు తీవ్రంగా గాయపడగా ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ ్యక్తిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. వెంటనే వీరి వివరాలు తెలియకపోవడంతో పోలీసులు ఆరాతీస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ సంఘటనపై తమకు ఇంకా ఫిర్యాదు అందకపోవడంతో మృతి చెందింది ఎవరన్నది ఇంకా నిర్ధారణ కాలేదని, ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వారు మాత్రం నర్సంపేట ప్రాంతానికి చెందిన కుంటం శివకుమార్, గడ్డం అశోక్‌కుమార్ అని ప్రాథమికంగా అందిన సమాచారం బట్టి తెలిసిందని ఎస్ఐ నగేష్ తెలిపారు.






# మిల్లు ప్రారంభోత్సవంలో ఎంపి కవిత

*కేసముద్రం, మార్చి 28, ప్రభాతవార్త*



కేసముద్రంలో రడం వెంకన ్న పార్ట్‌నర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రైస్ ఇండ్రస్టీస్ ప్రారంభోత్సవానికి మానుకోట ఎంపి మాలోతు కవిత హాజరయ్యారు. మిల్లు నిర్మాణాన్ని పరిశీలించి యాజమూన్యానికి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కవితో పాటు హాజరైన మరో నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ పర్కాల శ్రీనివాస్‌రెడ్డిలను మిల్లు యాజమాన్యం శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, గిరిధర్‌గుప్త, గాంతి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో రైతు మృతి

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*



మండలంలోని మదనాపురం శివారు దూపతండాకు చెందిన మాలోతు లాలు (45) అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందిన విశాద సంఘటన గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మదనాపురం చెరువు కట్ట సమీపంలో తన పొలానికి నీరు పెట్టేందుకు భార్యతో కలిసి వచ్చిన లాలు మోటరు పని చేయకపోవడంతో దానిని సరిచేసే ప్రయత్నం చేసాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా విద్యుద్ఘాతానికి గురైన లాలు బావిలో పడిపోయాడు. ఇది చూసిన భార్య ఏడుస్తూ కేకలు వేయడంతో చట్టు పక్కల వారు అక్కడికి చేరుకొని లాలును బావిలో నుండి బయటకు తీసారు. అయితే లాలు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రమాద భాధితుడికి పరామర్శ

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాకు చెందిన బాలు రోడ్డు ప్రమాదంలో గాయపడగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో నాయకులు ఆయనను పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలు తెలుసుకొని ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గురైన బాలు త్వరగా కోలుకొని యదాతథ స్థితికి రావాలని కోరుకుంటున్నట్లు స్వామి తెలిపారు.

# డా॥ రామకృష్ణకే ఎంపి టికెట్ కేటాయించాలి

## -ఉమ్మడి వరంగల్ జిల్లా క్రైస్తవుల అసోసియేషన్

*వరంగల్ కలెక్టరేట్, మార్చి28, ప్రభాతవార్త:-*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా॥రామకృష్ణకే ఎంపి టికెట్ కేలాయించాలని వరంగల్ జిల్లా క్రైస్తవ అసోసియేషన్స్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ ట్రైసిటి క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్స్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అద్యక్షుడు రెవరెండ్ పాస్టర్ ఐజాక్, ఉపాధ్యక్షుడు పాస్టర్ జోసఫ్ ప్రభాకర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైసిటి క్రిస్టియన్ ఫెలోషిప్, ఆల్ క్రిస్టియన్ అసోసియేషన్స్ వారు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని అన్నారు. ఏఐసీసీ పెద్దలు సోనియా గాంధీ, మల్లికార్జున కర్గే, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలను కోరారు. వరంగల్ పార్లమంఎంట్ పరిధిలో మూడున్నర లక్షల ఓట్లు దళిత క్రైస్తవులవి వున్నాయని, రామకృష్ణకు టికెట్ ఇస్తే అందరం సహకారం చేస్తామన్నారు. పెరుమాండ్ల రామకృష్ణ పేదల డాక్టర్‌గా విద్యావంతుడిగా వరంగల్ వాసిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి గ్రామం ప్రతి పట్టణంలో గత ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాల మీద గత ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలకు చేరువలో ఉండి ప్రజల కష్టసుఖాలను తెలిసిన వ్యక్తిగా రామకృష్ణ బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ ప్రజల గురించి పరితపించే వ్యక్తిగా హైదరాబాదులోని గల గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ వరంగల్లో కీలక పాత్ర పోషించారు. శాసనసభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ పరిధిలో క్రైస్తవులందరినీ ఏకతాటి మీది తీసుకువచ్చి వరంగల్ ఎమ్మెల్యేల గెలుపులో తనవంతు బాధ్యతగా కష్టపడ్డాడు. ఇలాంటి నాయకుడికి టికెట్ ఇవ్వాలని ఉమ్మడి వరలంగల్ జిల్లా క్రైస్తవులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ అద్యక్షులు రేవరెండ్ డా॥ దామేర ఐజాక్, ఉపాధ్యక్షులు రెవరెండ్ డా॥ఎం జోసఫ్ ప్రభాకర్, ఇంచార్జ్ సెక్రటరీ సువర్ణ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ చైర్మన్, డైరెక్టర్ల నీతి గురించి అందరికీ తెలుసు

**- అవినీతికి ప్రతిరూపం సొసైటీ చైర్మన్**

**- విమర్శించిన కాంగ్రెస్ డైరెక్టర్లు, నాయకులు**

మల్హర్ రావు, మార్చి 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోవడంతో గురువారం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సొసైటీ డేరెక్టర్లు మరియు నాయకులు మాట్లాడుతూ బుధవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ మా పార్టీకి చెందిన చైర్మన్, డైరెక్టర్లు నీతికి నిజాయితీకి మారుపేరని పేరుకోవడం వినడానికి హాస్యంగా ఉందని ఎద్దేవా చేశారు. తీవ్ర అవినీతి ఆరోపణలతో సంవత్సరం పాటు పదవి నుండి తొలగించబడి కోర్టు ఆర్డర్‌తో తిరిగి పదవి తెచ్చుకున్న చైర్మన్ గురించి పూట్ట మధుకు తెలియదా అని ప్రశ్నించారు. అదేవిధంగా బిఆర్ఎస్ డైరెక్టర్లుగా కొనసాగుతున్న నాయకులు పేదల భూములు లాక్కోవడం, మహిళలపై అత్యాచారాలు చేయడం, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో రైతులను దోచుకోవడం పుట్ట మధు కు కనిపించలేదా అని తీవ్రస్థాయిలో విమర్శించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ మాట్లాడుతే అధికార పార్టీకి అమ్ముడుపోతూ పార్టీ మారుతున్నారని విమర్శించిన పుట్ట మధు రాజకీయ ప్రస్థానంలో ఎన్ని పార్టీలు మారారో ఆత్మ విమర్శ చేసుకోవాలని హితువు పలికారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలే లేకుండా చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా చేయవలసిన అవసరం లేదని తెలిపారు. న్ని పుట్ట మధు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని సంబోధించారాని దేనికోసం సిగ్గుపడాలో మాకు అర్థం కావడం లేదని రాష్ట్రంలో మచ్చలేని నాయకుడిగా పేరు ఉన్న శ్రీధర్ బాబు నాయకత్వంలో పని చేసుకున్న ఒదుకు గర్వపడుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, ఒన్న తిరుపతి రావు, బానోత్ సమ్మక్క, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసర చంద్రయ్య, జిల్లా యువజన కార్యదర్శి మండల రాహుల్, మండల యూత్ ప్రెసిడెంట్ గడ్డం క్రాంతి నాయకులు బొబ్బిలి రాజు గౌడ్, జక్కుల వెంకటస్వామి, ఆడవాల మహేష్, ఆర్ని రాజబాబు, మేనం సతీష్, రాగం రమేష్, రాగం ఐలయ్య, రావుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

**- ప్రజా సమస్యలపై పట్టింపులేని ప్రజాప్రతినిధులు**

మల్హర్ రావు, మార్చి 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ఎంపీపి చింతపల్లి మలహాలు రావు అధ్యక్షతన జరగవలసిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. మూడు నెలలకు ఒకసారి ప్రజా సమస్యల పరిష్కారం వైపు కృషి చేయవలసిన ప్రజాప్రతినిధులు ఒక్క రోజు సమావేశానికి రాని పరిస్థితుల్లో ఉన్నారు. దీంతో గ్రామాలలోని సమస్యలు..సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. ముఖ్యంగా వేసవికాలం నేపథ్యంలో తాగునీటి సమస్యపై పరిష్కారం దొరుకుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది.

## సొసైటీ వైస్ చైర్మన్ పై వీగిన అవిశ్వాసం

**- పదవిలో కొనసాగుతున్న మల్క సూర్యప్రకాష్ రావు**

మల్హర్ రావు, మార్చి 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు పై పాలకవర్గ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం కోరంలేక వీగిపోయినట్లు జిల్లా సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ కార్యక్రమంలో తీర్మానం ప్రవేశపెట్టిన పాలకవర్గ సభ్యులు హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు. దీంతో గత వైస్ చైర్మన్ గా పని చేసిన మల్క సుర్య ప్రకాష్ రావు పూర్తిస్థాయి పదవీకాలంలో కొనసాగనున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన కృష్ణారెడ్డి -త్రిషలా వివాహమహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంటన కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలి

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త




స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాఖ్య ఏపీఎం మహేందర్, స్వీప్ నోడల్ అధికారి కొర్ర సారయ్యలు అన్నారు. గురువారం ఆదర్శ మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు నమోదు, స్వేచ్ఛాయుత వాతావరణంలో అందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందులో సమాఖ్య అధ్యక్షులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న సిఆర్పిఎఫ్ జవాన్ కి వీడ్కోలు

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త



58 బెటాలియన్ సిఆర్పిఎఫ్ కాటారంలో విధులు నిర్వహిస్తున్న కేరళకు చెందిన సురేష్ కుమార్. మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా స్థానిక కాటారం సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి మరియు ఇతర తోటి జవాన్లు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కేరళ రాష్ట్రానికి చెందిన సురేష్ కుమార్ 1996 లో సిఆర్పిఎఫ్‌లో కానిస్టేబుల్ గా నియమితులై ప్రస్తుతం ఏ.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తూ 2024 మార్చి నెలలో సిఆర్పిఎఫ్ నుండి వాలంటరీ రిటైర్మెంట్ వెళ్తున్నారు. సిఆర్పిఎఫ్ లో ఉండి దేశంలో ఎన్నో రాష్ట్రాలలో విధులు నిర్వహించి అలాగే కాటారంలో తను విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి మరియు ఇతర జవాన్లు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జక్రియా ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు

ప్రభాతవార్త-బాలసముద్రం:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు నేడు(శుక్రవారం) సాయంత్రం 5.30 గంటలకు హన్మకొండ జక్రియా ఫంక్షన్ హాల్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్టు ఒక ప్రకటలో తెలియజేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉంటారని,అల్లా అందరిని చల్లగా చూడాలని,మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు.ప్రతి సంవత్సరం సొంతంగా ఇఫ్తార్ పార్టీని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు.కావును పార్టీలకు అతీతంగా ముస్లిం సోదరులు, మత పెద్దలు ఇఫ్తార్ పార్టీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సహకార సంఘంను అభివృద్ధి దశలో తీసుక వెళ్తున్నం

**-మొడ్డి బకాయిలను వసూళ్లు చేసి రైతులకు దీర్ఘ స్వల్ప కాలిక రుణాలను అందిస్తున్నాం**

**-69వ మహాసభలో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ది విశాల సహార సంఘం మహాసభ 23, 24 ఆర్థిక సంవత్సరం 69వ వార్షిక నివేదికలో భాగంగా అధ్యక్షులు రవీందర్ గౌడ్ సభ్యుల ఆధ్వర్యంలో నివేదిక ఆధారంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యవర్గం ఏర్పడక ముందు 442 సభ్యులు ఉండగా అప్పుడు దివాలా దశలో ఉన్న సంఘం ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని స్థితిలో సంఘం ఉన్నదని, కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత కొత్త సభ్యులను చేర్చుకొని ప్రతి ఒక్కరికి రుణాలిస్తూ ప్రస్తుతం 5339 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి ఒక్కరికి రైతులకు పంట రుణాలను అందిస్తున్నామని, వారికి స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నామని వారు అన్నారు. విశాల సహకారం సంఘం నుండే కాకుండా కర్షక మిత్ర సంఘాల నుండి అప్పులు తీసుకొచ్చి రైతులకు అందిస్తున్నామని అన్నారు. సొసైటీలో కొంతమంది మృతి చెందిన సభ్యులు భూమిలేని సభ్యులు ఉన్నారని, వారిని సంఘం నుండి తొలగించి ముందు ముందు అభివృద్ధి దశలో తీసుకెళ్తామని ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ అన్నారు. సంఘంలో మినరల్ వాటర్ ప్లాంట్‌తో ఏరాష్టఉ చేసి లాభాల్లో తీసుకొని వెళుతూ సంఘంలో ఏనీ టైం వాటర్ ప్లాంట్ షెడ్డు వేసి ఆదాయాన్ని పెంచుకుందామని అన్నారు. ఈ సభకు సభ్యుల సంఖ్య కొంతవరకు తగ్గడం బాధాకరమని ప్రతి ఒక్కరికీ తెలిపినప్పటికీ ఎలక్షన్ కోడ్ ఉండడం వల్ల సభ్యులు ఎక్కువ మంది హాజరు కాలేకపోయారని ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శేషగిరి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ స్రవంతి, డైరెక్టర్లు బరీదుల రాజిరెడ్డి, ముప్పు మహేందర్, మంతుర్తి సమ్మయ్య, పోశయ్య, శ్రీనివాస్, సూర్య, కొంతమంది డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాలేక పోయారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులతోపాటు క్లార్క్ ఎల్.జాన్సి రాణి, హింగే శివకుమార్, టి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ఏఆర్ హోటల్‌లో గుమగుమలాడే రుచులతో సందడిగా సుబేదారి

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ సుబేదారిలోని ఏఆర్ హోటల్ కన్వెన్షన్ హాల్‌లో వివిధ రకాల వంటకాలతో గుమగుమలాడే రుచులతో సుబేదారి ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంటుంది. రంజాన్ మాసంలో కులమతాలకతీతంగా హలీం, హరీస్, కీర్, చికెన్‌తో తయారు చేసే వివిధ రకాల వంటకాలు భోజన ప్రియులు రుచి చూస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సందర్భంగా ఏఆర్ హోటల్ కన్వెన్షన్ హాల్ యాజమాని అప్సర్ మహ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వివిధ రకాల వంటకాలను తయారు చేస్తూ ప్రతి కస్టమర్‌కి నాణ్యమైన రుచికరమైన రకరకాల వంటకాలు అందిస్తున్నట్లు తెలిపారు.

# తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి

## -కలెక్టర్ సిక్తాపట్నాయక్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వేసవి కాలం ముగిసేంత వరకు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ఏ చిన్న సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై గ్రామీణ



త్రాగునీటి సరఫర శాఖ అధికారులు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన అన్ని మండలాల్లోని గ్రామాలలో తాగునీటికి సంబంధించిన బోర్లు, బావులు, చేతి పంపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా, మోటరప్ల, పైపులైన్ల మరమ్మత్తులపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జడ్పీసీఈవో విద్యాలత, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీఆర్‌డీవో నాగపద్మజ, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేషం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు సునీత, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల కోడ్ దృష్ట్యా బెల్ట్ షాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారులు, స్థానిక పోలీసుల సహాయంతో మూకుమ్మడిగా దాడులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బుధవారం రాత్రి బెల్ట్ షాపులో తనిఖీలు నిర్వహించి రూ.10,800 విలువ చేసే మద్యాన్ని పట్టుకొని, షాపు నిర్వాహకుడు ఎలిగేటి రమేష్‌పై కేసు నమోదు కూడా చేశారు. అలాగే గురువారం ఉదయం దామెరలోని బెల్ట్ షాపులపై దాడులు చేసి 30వేల మద్యాన్ని పట్టుకొన్నారు. నిర్వాహకులు అయిన బేతి భాస్కర్, తండ్రి రాఘవులు, చల్ల రాజిరెడ్డిలపై కేసు నమోదు చేశారు. అలాగే కేశవాపూర్ గ్రామంలో మోడం శ్రీనివ్, సయ్యద్ చాంద్‌ల షాపుల్లో రూ.25వేల మద్యాన్ని పట్టుకున్నారు. గోపాల్పూర్‌లో 4వేల మద్యాన్ని పట్టుకొని కంచర్ల కమలాకర్‌పై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో స్థానిక ఎస్ఐ గోదారి రాజుకుమార్‌తో పాటు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు క్షుణ్ణంగా తెలియజేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఎన్నికల విధులలో పాల్గొనే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వాహణకు సంబంధించిన అన్ని నియమ నిబంధనలను గురించి మాస్టర్ ట్రైనర్లు క్షుణ్ణంగా తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల నిర్వాహణఖు సంబంధించిన అంశాలపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్లు రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో వైవి.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డా.నారాయణ, డీఇవో డా.అబ్దుల్‌హై, మాస్టర్ ట్రైనర్లు సుధాకర్‌రెడ్డి, కుమార్, నరేందర్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనరసింహాను కలిసిన ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆరెలు 70 శాతం వ్యవసాయం ప్రధాన వృత్తిగా చిన్న సన్నకారు, రైతులుగా వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారని ఆరె కులం ప్రజలు నేడు తెలంగాణ రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాలలో వెనుకబడి ఆత్మన్యూనతా భావంతో జీవనం గడుపుతున్నారని నేటికి కేంద్ర పరిపాలన శాఖ ఉద్యోగాలకు ఎన్నిక కాలేకపోతున్నారు. రాష్ట్ర క్యాడర్లో ఉన్న పదవులకు ఎన్నిక కాలేకపోతున్నారు. ప్రతిష్టాత్మకైన రాష్ట్ర కేంద్రం ప్రభుత్వా కళాశాలల్లో సీట్లు పొందలేకపోతున్నారు. రాజకీయంగా నేటికి చట్టసభలలో ఆరె వాళ్లకుఅ వకాశం లేదన్నారు. ఆరె కులం నుండి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన వారు కూడా లేరన్నారు. ఈ రకంగా అనేక రంగాలలో వెనుకబడి ఉన్న ఆరె కులం అభివృద్ధిలోకి రావాలి అంటే ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు వెయ్యి కోట్లు కేటాయించి కులం సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వ్యాపారంగా ముందడుగు వేసి సమాజంలో ఇతర వర్గాలతో సమానమైన జీవన విధానం కొనసాగించడానికి అవకాశం ఉండేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఆరె కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ దిగంబర్ రావు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్‌రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు లడే భీంరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుక్కిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. గురువారం దామెర మండల సీపీఐ సమితి సమావేశంలో బిక్షపతి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చి ఉన్న ఉద్యోగాలను కూడా తొలగించిన చరిత్ర బిజెపికి ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయల రాయతీస్తూ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా హరించిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థా రోజు రోజుకు దిగజారుతుందని, మరోపక్క ఆకలి దారిద్రం దిగువన సుమారు 40 కోట్ల మంది జీవిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పేదలపై పూర్తిగా నిర్లక్ష్యం వివరిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు, రైతులు, సమస్యలు నిరంతరం ఎక్కువైతున్నాయని, ఉద్యోగాలు రాక నిరుద్యోగ వ్యవస్థ రోజు రోజుకు పెరుగుతున్నదన్నారు. దేశంలో ఆదివాసిలపై గిరిజనులపై ముస్లిం క్రిస్టియన్స్‌లపై మైనార్టీలపై దాడులు పెరిగినా అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రపంచంలో అనేక దేశాలు ఒక పక్క సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా మనదేశంలో మూఢనమ్మకాలు, మతవిద్వేశాలు, రెచ్చగొడుతూ పాలక ప్రభుత్వాలు తమ పాలన కొనసాగిస్తున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. దేశాభివృద్ధికి సహకరించే విధంగా ప్రజలు కదిలి రావాలని సిపిఐ జిల్లా కార్యదిర్శ కర్రె బిక్షపతి కోరారు. ఈ సమావేశానికి కొట్టెపాక రవి, అధ్యక్షత వహించగా సమావేశంలో మండల కార్యదర్శి అంబి సాంబయ్య, భాస్కర్, ఎడ్ల మంజుల, అమ్మ సాంబయ్య, గంధం శోభ, జయ, శివ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ నూతన కమిటీ ఎన్నిక

పరకాల, మార్చి 28, ప్రభాతవార్త



మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్(ఐఎన్‌టీయూసి అనుబంధం) ఆధ్వర్యంలో కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు.గురువారం పట్టణం లోని అమరదామంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అద్యక్షుడు పాశం రవి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా సోదా రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పసుల సారయ్య, సూదమల్ల సతీష్, అధ్యక్షునిగా బొచ్చు ఐలయ్య, ఉపాధ్యక్షులుగా గుర్రం సరోజన, మంద మహేష్, మడికొండ ప్రమోద్, బుస రవి, ఇనగాల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కోగిల సుమన్, సహాయ కార్యదర్శిలుగా ఒంటేరు నాగరాజు, మడికొండ సుధాకర్, చెరుకు వేణు, మడికొండ వసంత, బొచ్చు సారయ్య, కోశాధికారిగా చేరుకు నాగరాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో కార్మికుల పక్షాన నిలబడి ఉద్యోగాల క్రమబద్దీకరించి,సమాన పనికి సమాన వేతనం దక్కే వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.మున్సిపల్ కార్మికులకు పని భద్రత, ఈఎస్ఐపిఎఫ్‌ను వర్తింప చేయాలని కార్మకులు ఐక్యతతో ప్రతి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మంద కృష్ణని కలిసిన బిజెపి పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగని గురువారం బిజెపి పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలను చేసిన కేటిఆర్‌ను అరెస్టు చేయాలి

ప్రభాతవార్త-సుబేదారి



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, శాసన సభ్యుల కల్లకుంట్ల తారక రామారావు నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నందుకు నిరసనగా టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎస్‌హెచ్‌వో హన్మకొండ కేటిఆర్‌ను అరెస్టు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస రావు మాట్లాడుతూ 2500 కోట్ల రూపాయలు, కాంట్రాక్టర్ దగ్గర, బిల్డర్స్ దగ్గర వసూలు చేసి డిల్లికి పంపించాడని లేని పోని అబద్దాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి యొక్క పరువు, బాధ్యతలకు కూడా భంగం కలిగించే విధంగా మాట్లాడుతున్నాడని, తెలంగాణ ముఖ్యమంత్రి లోక్‌సభ ఎన్నికల తర్వాత భారతీయ జనత పార్టీలోకి వెళ్తాడని ముఖ్యమంత్రి స్థాయి తగ్గించే విధముగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా మాట్లాడుతూ కేటిఆర్ వద్ద ఎటువంటి ఆధారాలు లేకున్నా తప్పుడు మాటలు నిరాదార ఆరోపణలు చేస్తున్నాడన్నారు. టిపిసిసి కార్యదర్శి ఈ.వి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ, రాజాలి, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, సయ్యద్ రజాలి, బంక సంపత్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తోట వెంకట్‌రాజ్‌కుమార్, లీగల్ సెల్ నాయకులు తొగరు జగన్మోహన్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలువాల కార్తిక్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్‌యాదవ్, మంద రాకేష్, బంక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సీతారాం నాయక్



ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :
ములుగు జిల్లా వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లో పలు వివాహా వేడుకలకు మాజీ ఎంపీ, బిజెపి మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ దంపతులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ములుగు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వినయ్ కుమార్



ములుగు, ప్రభాతవార్త :
ములుగు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మసరగాని వినయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బజారు శ్యాం ప్రసాద్, జనరల్ సెక్రటరీ కన్నోజు సునిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ రాధారపు శ్రీనివాస్, బి. రాం సింగ్, లేడీ జాయింట్ సెక్రటరీ మేకల మానస, ట్రెజరర్ బానోతు స్వామి దాస్, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ ఒరుగంటి రాజేందర్, ఈసీ మెంబర్లు బల్ల ప్రతాప్, సుష్మిత, నవత, డి. సంజీవ, మేకల అశోక్, మాజీ అధ్యక్షులు వై. నర్సి రెడ్డి, బి. చంద్రయ్య, వేణుగోపాల చారి, ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ సభ్యులు సమిష్టిగా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.


## ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా భాస్కర్



ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :
ములుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా ఎం. భాస్కర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను డాక్యుమెంట్ రైటర్స్ గౌరవ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో డాక్యుమెంట్ రైటర్లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ ప్రజల దస్తావేజులకు అందుబాటులో ఉండి సేవ చేయాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

## వివాహ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

పోచమ్మ మైదాన్, మార్చి 28, ప్రభాతవార్త
వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ ప్రాంత పరిధిలో ఉన్న బ్యాంక్ కాలనీలో గల ఇన్నర్ వీల్ ఫంక్షన్ హాల్‌లో కొత్తపెల్లి వారి వివాహ వేడుకకు తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర గార్డెన్స్‌లో టిఎస్ ఆర్‌డిసి మాజీ చైర్మన్ మెట్టుశ్రీనివాస్ కుమారుని వివాహ వేడుకకు హాజరై వధువరులను ఆశీర్వదించారు. అనంతరం టీ, టిఫిన్ సెంటర్ వ్యాపార సముదాయం ప్రారంభించి వ్యాపార యాజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, పల్లం పద్మ, రవి, మాజీ కార్పొరేటర్ యెలుగం సత్యనారాయణ, లీలావతి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విద్యుద్ఘాతంతో ప్రాణాపాయ స్థితిలో యువకుడు



వాజేడు, మార్చి 28, ప్రభావార్త:
అటవీ జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ యువకుడు ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ములుగు జిల్లా చల్వాయి గ్రామానికి చెందిన అట్టం అభినయ్ తన అమ్మమ్మగారి గ్రామమైన చెరుకూరు చుట్టుపు చూపుగా వచ్చి బుధవారం సాయంత్రం ఇసుక ట్రాక్టర్‌ల లోడింగ్ నిమిత్తం కూలికి వెళ్లాడు. తెల్లవారు జామున లోడింగ్ ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాలు అయి ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతుండగా చూసిన బంధువులు అత్యవసర చికిత్స నిమిత్తం హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. బంధువులు పూనెం రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎ సై తెలిపారు.

## అమరజీవి బండారి చిరంజీవి ఆశయ సాధనకై ఉద్యమించాలి

-ఎంసిపిఐ(యు) పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు పెద్దారపు రమేష్



ప్రభాతవార్త-బాలసముద్రం:
దామెర మండలం హనుమకొండ జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలో గురువారం ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు అమరజీవి బండారి చిరంజీవి స్థూప నిర్మాణంకై శంకుస్థాపన హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులై 20 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీలో చేరి అనేక విద్యార్థి సంఘ బాధ్యతలు చేపట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలను నిర్వహించారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా విద్యార్థి జేఏసీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించి వరంగల్ జిల్లా కో-కన్వీనర్‌గా పని చేశారన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కేంద్రంగా చేసుకుని మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని పతక స్థాయికి తీసుకెళ్లడంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అరెస్టులు లాటి దెబ్బలు లెక్కచేయకుండా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారన్నారు. అమరజీవి బండారి చిరంజీవి ఈ దేశంలో దోపిడీ లేని అసమానతలు లేని సమాజం రావాలని నవ సమాజం ఏర్పడాలని కార్మిక కర్షక కూలి రాజ్యం ఏర్పడాలని మనువాద అగ్రవర్ణ ఆధిపత్య వ్యవస్థ స్థానంలో ఎలాంటి కులవృత్యాసాలు, వర్గ వృత్యాసాలు లేని వర్గ రహిత కులరహిత సమ సమాజ నిర్మాణం కావాలని పరితపించి పోరాటాలు చేశాడన్నారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపంలో నిలుస్తూ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడుతున్న బండారి చిరంజీవి మే 28, 2023న రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి సంస్మరణార్థం వారి త్యాగాల ముందు భవిష్యత్తు తరాలకు తెలియజేయడం కోసం ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తక్కెళ్లపాడు గ్రామంలో స్థూప నిర్మాణం చేయుటకు పూనుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థూప నిర్మాణకై శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కుసుంబ బాపురావు, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, సీనియర్ కామ్రేడ్ కర్ర వెంకటరెడ్డి, పార్టీ సభ్యులు మనోహర, మట్టెేడ మొగిలి, గోనెల గోపాల్, తక్కెళ్లపాడు గ్రామ పెద్దలు సార కిషన్, బొద్దు రాజయ్య, మాడిశెట్టి ం'వి, రమేష్, రవీందర్, కుమార్, రామకృష్ణ, ప్రభాకర్, ప్రేమ్‌కుమార్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు గుడ్‌ఫ్రైడే

కొణిజర్ల, మార్చి 28, ప్రభాతవార్త:
క్రీస్తు చూపిన మార్గమున అనుసరణ ద్వారానే ప్రపంచ మానవాళికి రక్షణ కలుగుతుందని నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా డాక్టర్ గొల్లమందల నోవా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యేసుక్రీస్తును చనిపోయిన రోజుని పురస్కరించుకొని గుడ్‌ఫ్రైడే పేరుతో ప్రతి సంవత్సరం కూడా నేడు విశేషంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం తెలిసిన విషయమే. వైరా చర్చీ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్ల మందల నోవా మాట్లాడుతూ మానవాళిని రక్షించుటకు కొరకు యేసుక్రీస్తు భూమి మీదకు వచ్చి ప్రజల మధ్య అత్యంత పవిత్రంగా జీవించి మనుషులందరూరక్షణ పొందవలెననిపేర్కొన్నారు.

# ములుగు వార్త

## రామప్ప హుండీ ఆదాయం రూ.4,87,908లు



వెంకటాపూర్, మార్చి 29, ప్రభాతవార్త :
ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు గురువారం ఈఓ బిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో మేడారం, మహా శివరాత్రి సందర్భంగా హుండీల్లో భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. ఉదయం 11 గంటలకు జరిగిన హుండీ లెక్కింపు లో రూ. 4,87,908 లు ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. సదానందం, ఏఎస్సై కిట్టయ్య, ఆలయ పూజారులు కె. హరీష్ శర్మ, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



పాలకుర్తి, మార్చి28 ప్రభాతవార్త :
పాలకుర్తి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సోదరుడైన రాపాక వెంకటేశ్వర్లు-అరుణ కుమారుడు శ్రీకాంత్-స్పందన వివాహాం పాలకుర్తి మండలకేంద్రంలోని మాంగళ్య గార్డెన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బిజేపి పార్టీ విజయం కోసం కృషి చేయాలి

పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం
వరంగల్ జిల్లా బిజేపి అధ్యక్షుడు గంట రవికుమార్

వరంగల్ కలెక్టరేట్, మార్చి28, ప్రభాతవార్త:-
బిజేపి పార్టీ విజయం కోసం కృషి చేయాలని గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జోన్ ఇన్‌చార్జీల, డివిజన్ అధ్యక్షుల, డివిజన్ ఇన్చార్జిల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలకు బూత్ స్థాయి నుండి కార్యకర్తలను సమాయత్తపరిచేందుకు అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి వరంగల్ జిల్లా బిజేపి అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ...ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అన్నారు. పోలింగ్ బూత్ కమిటీలను పటిష్టపరుస్తూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో చేరే విధంగా ప్రతి పోలింగ్ బూత్ సభ్యులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు, బిజేపి నాయకులు, ఓబిసి మోర్చా అధ్యక్షుడు, యువమోర్చా అధ్యక్షుడు, బిజేపి జోనల్ ఇన్చార్జిలు, డివిజన్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనాగులమ్మ సుంకు పండుగ

- ఆదివాసీ సాంప్రదాయ పద్ధతిలో పూజలు
- గండొర్రె గుట్ట వద్ద వన దేవతకు ప్రత్యేక పూజలు
- అలంకరించిన ఆదివాసీ థింసా నృత్యాలు
- వెల్లాధిగా తరలివస్తున్న భక్తులు
- రాజుపేటలో పండుగ వాతావరణం





మంగపేట మార్చి28, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని పండుగ వాతావరణం నెలకొంది. ప్రతీ సంవత్సరం ఆదివాసీ సాంప్రదాయ పద్దతిలో శ్రీనాగులమ్మ సుంకు పండుగను పెద్ద ఎత్తున నిర్వహించడం సాంప్రదాయ బద్దంగా వస్తుంది. సుమారు ఒక వారం రోజులుగా రాజుపేట పరిసర ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వాగొడ్డుగూడెంకు తరలి వస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో వెలసిన శ్రీనాగులమ్మ అమ్మవారికి సుంకు పండుగ మూడవ రోజున గురువారం రోజున భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ఆలయ ప్రధాన పూజారి శ్రీరామక్రిష్ణ స్వామీజి నిర్వహించారు. ఈసుంకు పండుగ ఈకార్యక్రమంలో బాగంగా గురువారం ఉదయం శ్రీనాగులమ్మ మణి రూపంలో కొలువున్న గండొర్రె గుట్టకు పూజారులు చేరుకున్నారు. అమ్మవారికి సంబందించిన వడ(గుహ) వద్ద పసుపు కుంకుమతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాలాయిగూడెం వద్ద ఉన్న గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ శ్రీనాగులమ్మ అమ్మవారికి సంబందించిన వేల్పుల జెండాలను తీసుకుని వెళ్ళి గోదావరి నది ప్రవహించే అంచున ఏడు జలకం బావులను(చెలమల)ను ఏర్పాటు చేసి పసుపు, కుంకుమ వివిధ పుష్పాలతో పత్రాలతో పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్ర జలాలతో స్నానాలు ఆచరించారు. అనంతరం రాత్రి అమ్మవారికి సంబందించిన వేల్పుల యొక్క ఢాలు గుడ్డకు వరి ధాన్యంతో సుంకు పండుగ కార్యక్రమాన్ని రాత్రి 11.45గంటలకు సు ంకు నిర్వహించి ఢాలు గుడ్డ చరిత్రను ఆదివాసీ పూజారి నాగుల శ్రీరాములు భక్తులకు తెలియజేశారు. సుంకు పండుగలో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు ప్రధానాకర్షణగా నిలిచాయి. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామక్రిష్ణ స్వామీజీ ఆధ్వర్య ంలో నిర్వహించగా పూజారులు వడ్డెలు బాడిశ నాగ రమేష్, మడ్కం లక్ష్మయ్య, సోడి సత్యం, నూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కొర్సా శ్రీకాంత్, చౌళం భవాని, కట్ట సమ్మక్క, తుర్స చిన్నబ్బాయి, సోడి శ్రీను, ఇరుప రామక్రిష్ణ, కొమురం ధనలక్ష్మీ కొమురం, పాపారావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడ్కం రాజేశ్వరరావు, కొర్స ముసలయ్య, కారం సాంబయ్య , మడ క ం రమేష్, కుర్స నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక తోడ్పాటు..!

### కేయూ మాజీ వీసీ వెంకటరత్నం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :

వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని, సాంకేతిక విప్లవం ప్రపంచ రూపురేఖలను మార్చివేసిందని, నేడు టెక్నాలజీ అనేక రంగాల అభివృద్ధికి మార్గదర్శకంగా దోహదపడుతుందని కేయూ మాజీ వీసీ ప్రొ.వెంకటరత్నం అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాణిజ్యశాస్త్రం, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఫినిటెక్ రెవల్యూషన్ అనే అంశంపై గురువారం సాయంత్రం నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరత్నం ఈసందర్భంగా మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధితో ప్రపంచ వర్తక వాణిజ్యం సులభతరమైతుందని, కొనుగోలు విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లో కొనసాగుతుందన్నారు. ఇది మారిన ప్రపంచానికి అత్యవసర వస్తువుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ సాయిలు మాట్లాడుతూ కోవిడ్ వచ్చిన తరువాత వర్చువలన సెమినార్లు నిర్వహించడం పరిపాటిగా మారిందని, ఐతే టెక్నాలజీ వినియోగంతో ఆన్‌లైన్ సదస్సులు నిర్వహించడం మనం గమనించదగ్గ విషయం అన్నారు. యుజీసీ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ప్రొ.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి టెక్నాలజీ కొంతవరకు కారణమన్నారు. 2030నాటికి పూర్తిగా జీరో రూపీతో పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బిజినెస్ కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న సమాజం పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే తమ నిత్యకార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య మాట్లాడుతూ రెండురోజుల జాతీయ సదస్సులో పాల్గొన్న 60మంది పరిశోధన పత్రాలను సమర్పించినట్లు పేర్కొనారు. ఈ కార్యక్రమంలో కామర్స అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ రాజిరెడ్డి, ప్రొఫెసర్ సక్రియ, ప్రొ.కృష్ణమాచారి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వరలక్ష్మీ మాట్లాడుతూ ఫైనాన్స్ విభాగం ప్రపంచాన్ని శాసించేస్థాయిలో ఎదిగిందన్నారు. మార్కెట్లో ఏ వస్తువు కొనాలన్నా జీరో బడ్జెట్‌తో కొనుగోలు చేయవచ్చన్నారు. ఫైనాన్స్ కంపెనీలు వ్యాపార రంగం ఒకరినొకరు కోఆర్డినేషన్‌తో ప్రపంచాన్ని ఆర్థిక శక్తిగా రూపొందించుటకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొ.కృష్ణారెడ్డి, ప్రొ.రాజేందర్, ప్రొ.అమరవేణి, డా.ప్రగతి, డా.సాయిచరణ్, డా.రజని, డా.సురేష్, డా.గిరిప్రసాద్, డా.సునీత, డా.సరిత, డా.రమాదేవి, డా.నిరంజన్, డా.నరేందర్, డా.జ్యోష్ణ, పీఆర్వో ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## భక్తులతో పోటెత్తిన దూలుగొండ తల్లి జాతర

గుండాల, మార్చి 28 ప్రభాతవార్త :

ఈసం వంశీయుల ఇలవేల్పు దూలుగొండతల్లి జాతర మండలంలోని రోళ్లగడ్డ గ్రామంలో కన్నుపంగగా ప్రారంభమైంది, ఈసం వంశీయులు ప్రతి సంవత్సరం హోలీ పున్నమిలో బుధ, గురు, శుక్రవారం రోజులలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తారు. బుధవారం గుడి మెలుగుట, మండ మెలుగుట కార్యక్రమాలు గిరిజన సాంప్రదాయాలతో నిర్వహించారు. గురువారం దూలుగొండతల్లిని గద్దెలమీద ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి భక్తులు మండలం నుండే కాకుండా ఇతర జిల్లాలైన మహబూబాబాద్, ములుగు, ఖమ్మం నుండి పోటెత్తారు, భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటు అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. జాతరను పుస్కరించుకొని వాలీబాల్, క్యారమ్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం భక్తులు తమ మొక్కులు చెల్లించుకొన్న అనంతరం దూలుగొండతల్లి అమ్మవారి వనప్రవేశంలో జాతర ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో వడ్డెలు ఎట్టి వంశీయులు, తలపతులు ఈసం వంశీములు, ఈసం కృష్ణ, సమ్మయ్య, రాంమూర్తి, పాపారావు, కృష్ణ, వెంకటనారాయణ, మల్లయ్య, భిక్షం, సాంబయ్య, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## డా.సంకినేని వెంకట్‌కు అభినందనలు తెలిపిన మందకృష్ణ మాదిగ



ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :

కేయూ రాజనీతి శాస్త్రం విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ కాకతీయ యూనివర్శిటీకి వచ్చి డాక్టర్ సంకినేని వెంకట్‌ను అభినందించారు. ల్యాబర్తి గ్రామం వర్ధన్నపేట మడలం వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ సంకినేని వెంకట్ కావడం గర్వకారణం అని అభినందించారు. డాక్టర్ సంకినేని వెంకట్‌ను కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అభినందించారు. కార్యక్రమంలో మంద కుమార్‌మాదిగ, బొడ్డు దయాకర్, ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు సూరన్న, బిర్రు మహేందర్, విజయ్,గోలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఎర్రగట్టు జాతర

హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట వద్ద ఐదు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రంతో ముగియనున్నాయి. ఐదు రోజులపాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు. ఎంతో పవిత్రత కలిగిన స్వయంభు దేవాలయంగా కొనియాడ వడుతుంది. కోరిన కోరికలు తీర్చే స్వామిగా పేరుగాంచిన శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి కొలిచిన వారికి కొంగు బంగారమై ఉంటాడని నానుడి కలదు. ప్రతి సంవత్సరం హోలీ పండుగతో మొదలై ఐదు రోజుల పాటు నిర్విరాగ్గంగా భక్తుల పూజలు అందుకున్న వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారు శుక్రవారం ఉదయం తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవడంతో జాతర ముగుస్తుంది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు స్వామివారు తమ రతంలో హసన్ పర్తి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకోవడం జరుగుతుంది. అదేవిధంగా అమ్మవారు తమ రధం ద్వారా భీమారం దేవాలయానికి చేరుకుంటుంది. ఐదు రోజుల పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, పూజారులు, ఆలయ ఈవో కిషన్‌రావు ప్రత్యేక చర్యల ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అదేవిధంగా సక్సేనా సేవా సమితి వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం భక్తులు మన్ననలు పొందింది.

### -ఎంతో ఉపయోగపడిన వాష్ రూమ్స్

జాతర ప్రాంగణంలో వెంకటేశ్వర స్వామి ప్రియ భక్తుడైన నేదునూరి కోటేశ్వరరావు నిర్మించిన వాష్ రూమ్స్ భక్తులకు ఎంతగానో ఉపయోగపడినాయని, జాతరకు వచ్చిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. గత సంవత్సరం భక్తులు ముఖ్యంగా స్త్రీలు వాష్ రూమ్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డట్టు భక్తులు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది, పోలీసు శాఖ వారు ఐదు రోజులపాటు తమ సేవలను వెంకటేశ్వర స్వామి భక్తులకు వినియోగించి స్వామివారి కృపను పొందారు.



# రైతన్నల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

: మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**

అప్పుల బాద ఒక వైపు మరో వైపు ప్రస్తుతం పండించే పంటకు కరెంటు రాక సాగునీరందక మనస్థాపానికి గురైన ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన బుదవారం నల్లబెల్లి మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కాగా గురువారం మృతుడు సునావత్ నవీన్(27) కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ సాగునీరు సరిగ్గా లేక కరెంటు రాక పెట్టుబడి పెట్టి పంట చేతికి రాకపోవడంతో నవీన్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం బాదాకరమన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ఉసురు తీస్తుందన్నారు. నీళ్లు సరిగ్గా లేక, కరెంటు సరిగ్గా రాక పంటలు సరిగ్గా పండక రైతన్నలను ఆగం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి నవీన్ కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు చందాలు వేసుకొని ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకోవడానికి డీఈల, ఏఈల చుట్టు తిరిగే పరిస్థితి మళ్లీ ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వంలో పలు కారణాల చేత నష్టపోయిన రైతులను పరామర్శించడానికి స్వయంగా కేసిఆర్ మన నియోజక వర్గానికి రావడం, ఎకరాకు రూ.10వేల నష్టపరిహారాన్ని ఇప్పించడం జరిగిందన్నారు. వడగండ్లతో, కరెంట్ లేక, సాగునీరు అందక, రోగంతో నష్ట పోయిన ప్రతి పంటను సర్వే చేయించి రెండింతల నష్ట పరిహాన్ని చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇసుక దోపిడీకి అడ్డేది..?

-వాగులు వంకలు వదలని అక్రమార్కులు

-నామమాత్రంగా వ్యవహరిస్తున్న అధికారులు

-అక్రమంగా డంపు చేసుకుంటున్న వ్యాపారులు





**ప్రభాతవార్త-పరకాల:**

ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా కొనసాగుతోంది. వాగులు వంకలు వదల కుండా అక్రమార్కులు యథేచ్ఛగా సొమ్ము చేసు కుంటున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. పరకాల చలివాగు నుంచి ఇసుక దోపిడికి పాల్పడుతున్నారు. తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత అన్నట్టు వాగులు వంకలను కూడా వదలడం లేదు. సులభంగా డబ్బులు సంపాదించుకోవడం కోసం ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. పట్టణ శివారుల్లో జనసంచారం లేకుండా ఉండే ప్రాంతాల్లో ఇసుకను నిల్వ చేస్తున్నారు. ఇక్కడ నిల్వ చేసుకున్న ఇసుక అర్థరాత్రి మధ్య ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. నంబర్‌ప్లేట్లు లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహనానికి నంబర్ ప్లేట్ లేకుంటేనే పోలీసులు ఆపి జరిమానా విధిస్తారు. కార్డన్ సెర్చ్‌లు నిర్వహించిన సమయంలోనూ రిజిస్ట్రేషన్ లేని వాహనాలుంటే వాటిని అక్కడికక్కడే సీజ్ చేస్తారు. కానీ, నంబర్ ప్లేట్లు కూడా లేని ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కనీసం మందలించే నాథుడే లేడని పట్టణ ప్రజలు సంబంధిత అధికారులపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణపై స్పందించకుంటే వాగులు కనుమరుగై పోయి భూగర్భజలాలు అడుగంటి జీవకోటికి నీరు దొరకని పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. దీనికి దృష్టిలో పెట్టుకోవాల్సిన బాధ్యత మాత్రం సంబంధిత అధికారుల మీదే వుందని మేధావులు అంటున్నారు. చలివాగు నుండి అక్రమంగా తరలించే అక్రమార్కులను కట్టడి చేయడంలో సంబంధిత శాఖ విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ...**


అక్రమ ఇసుక రవాణాపై అధికారులు పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇసుకసురులు రెచ్చిపోయి అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుకసురులపై ఉక్కు పాదం మోపి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

-31 వరకు వడ్డీపై 90శాతం రాయితీ

-పట్టణ ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ నర్సింహా



**పరకాల, మార్చి 28, ప్రభాతవార్త**

ప్రజలందరూ పన్నులు చెల్లించి ప్రతి ఒక్కరూ మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నర్సింహ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి, నల్లాల తదితర పన్నులు సకాలంలో చెల్లిస్తేనే ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఈ నెల 31వరకు తప్పకుండా ప్రతి ఒక్కరూ ఇంటి తదితర పన్నులన్నీ చెల్లించాలని సూచించారు. లేదంటే జరిమానాలతో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆస్తి పన్నులు తప్పనిసరిగా ఈ నెల 31 లోపు ప్రతి ఒక్కరూ చెల్లించాలని సూచించారు. నల్లా పన్నులు చెల్లించకుంటే నల్లా కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఆస్తి పన్నులు బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 31 వరకు 90శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటివరకు బకాయి ఉన్న ఆస్తి పన్నుపై ఎంత వడ్డీ ఉందో దానిలో 10శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వడ్డీ రాయితీని ప్రజలందరూ అందిపుచ్చుకోని డబ్బులు ఆదా చేసుకోవచ్చన్నారు. ఇంటింటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. గడువు దాటితే రాయితీ వర్తించదని, పన్నుతో పాటు వంద శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# డీసీఎంలో ప్రయాణిస్తున్న వారిపై తేనెటీగల దాడి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

డీసీఎం వాహనంలో ప్రయాణిస్తున్న వారిపై తేనేటీగలు దాడిచేసిన ఘటనలో 25మంది గాయపడిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి సమీపంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం సమయంలో హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేటకు చెందినవారు మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకుని తిరిగి వస్తుండగా వరంగల్ -హైదరాబాద్ జాతీయ రహదారి రఘునాథపల్లి సమీపంలో అకస్మాత్తుగా డీసీఎంలో ప్రయాణిస్తున్న వారిపై తేనె టీగలు దాడిచేశాయి. 25మంది ప్రయాణీకులు గాయపడగా వారిని చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు కూడా ఉండ డంతో జనగామ మాత శిశు ఆస్పత్రిలో వైద్యులు వారికి ప్రత్యేక చికిత్సను అంది స్తున్నట్లు తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# ప్రజలకు న్యాయం చేయాలి...

- మల్టీ జోన్ - 1 ఐజి శ్రీ ఏ.వి రంగనాథ్- లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం

- పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సిబ్బంది సమీష్టిగా విధులు నిర్వహించాలి...

- ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి.. - ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి...



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

ప్రజలకు పోలీసు అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీసులు ప్రజల మన్ననలు పొందుతారని వల్టీ జోన్ - 1 ఐజి ఏ.వి. రంగనాథ్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే గారితో కలిసి పోలీసు అధికారులతో లోక్‌సభ ఎన్నికలతో పాటు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భండా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటి ప్లాన్ తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐజి గారికి వివరించారు. అనంతరం ఐజి ఏ.వి. రంగనాథ్ గారు మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలిసు అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా సమర్ధవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు దిగితే కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు. అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఐజి గారు పెర్కొన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ ఉన్న కేసులు, సివిల్ కేసులలో, ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్న ఐజి గారు లాంగ్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వరావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు, ఇన్స్పెక్టర్‌లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# భగీరథ...నాసిరకం కథ !



-ఇసుకకు బదులు కంకర చూర

-నాట్ ఫర్ సేల్ సిమెంట్ వాడకం







**ప్రభాతవార్త-పరకాల:**

పరకాల పురపాలక సంఘం పరిధిలోని పాత ట్యాంక్ పక్కన నిర్మించిన మిషన్ భగీరథ ప్రహరి గోడ నిర్మాణం నాసిరకంగా జరుగుతోంది. ఆ గోడ నిర్మాణానికి ఇసుక బదులుగా కంకర చూర వాడుతున్నారు. అంతేకాకుండా నాట్ ఫర్ సేల్ అనే సిమెంట్‌ను వాడుతున్నారు. ఆ పనులలో నాణ్యత లోపిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. సదసు కాంట్రాక్టర్ దాంతో నాసిరకం పనులు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరకాలలో పూర్వం ప్రథమంగా నిర్మించిన వాటర్ ట్యాంక్(పాతది) కొన్ని సంవత్సరాలుగా పరకాల మొత్తానికి నీరు సరఫరా చేసేది. అది ఇప్పటికీ చెక్కు చెదరకుండా నిలబడే ఉంది. ఇటీవల నిర్మించిన భగీరథ ట్యాంకుల వద్ద ప్రహారీ గోడ నిర్మించాలనే నిబంధన ఉంది. ఇదే అదునుగా కాంట్రాక్టరులు కబ్జా పక్క పనులు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని జనం ఆరోపిస్తున్నారు. అలాంటి నాసిరకం పనులతో నిర్మాణాలు జరుగుతున్న పర్యవేక్షణ లేకపోవడం పట్ల జనం రాజుల సొమ్ము రాళ్ళపాలు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. కాగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక ధర రూ.8వేలు ఉండగా కంకర చూర రూ.3వేలకే లభిస్తుండడంతో నాసిరకం పనులు చేస్తున్నారని జనం ఆరోపిస్తున్నారు.

# అనుమతివున్న తుపాకులను పోలీస్టేషన్‌లో అప్పగించాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రభుత్వం అనుమతులు ఉన్న తుపాకులను స్థాని పోలీస్టేషన్‌లో అప్పగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల తేదిలను ఎన్నిక కమీషన్ ప్రకటించడంతో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుదాల చట్టాన్ని అనుసరించి వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు ఉన్న తుపాకులను కలిగి ఉన్న వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు, తమ వద్ద ఉన్న తుపాకులను స్థానిక పోలీస్టేషన్‌లో అప్పగించాలని, ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని, వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి ఉన్న తుపాకులు వున్నాయని, ఇందులో హనుమకొండ జిల్లాలో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లాలో 18 అనుమతులు ఉన్న తుపాకులు ఉన్నాయని పోలీస్టేషన్‌ల్లో అందజేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి అందజేయబడుతుంది. అలాగే జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్న వారికి మినహాయింపు ఉంటుందని వరంగల్ పోలీస్ కమీషనర్ వెల్లడించారు.



-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా


# రైతులు ఉద్యానవన పంటల్లో సాంకేతిక సూచనలు పాటించాలి

**మహబూబాబాద్,మార్చి28,ప్రభాతవార్త**

జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న గురువారం జిల్లాలోని కురవి, సీరోలు, డోర్నకల్, మహబూబాబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయిల్‌ఫామ్, మామిడి, జామ, డ్రాగన్‌ఫ్రూట్, కూరగాయాల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటల్లో తీసుకోవాల్సిన సాంకేతిక సూచనలను వివరించారు. జిల్లాలో 6,631ఎకరాల్లో రైతులు ఉద్యానవన పంటలను సాగుచేస్తున్నారని ప్రస్తుత మార్చి, ఏప్రిల్ నెలలో పలు ఉద్యానవన పంటల సాగు వలన లాభం కలుగుతుందన్నారు. జిల్లాలో రైతులు డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యానవన పంటలు, కూరగాయాల సాగు, పూలసాగు తదితర వాటిని సాగుచేసి రైతులు నికర ఆధాయాన్ని పొందాలన్నారు. రైతులకు వర్మికాంపోస్ట్, వేపపిండి, కానుగపిండి, వేప నూనే వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో వంగ, టమాట, మిర్చి, బీర, బెండ, సొర తదితర పంటల సాగు విధానాన్ని కూడా తెలియజేశారు. ఆధునిక పద్ధతుల్లో చేపట్టాలని తెలిపారు. రైతు ఉత్పత్తి సమాఖ్యలుగా ఏర్పడి పంట కాలనీలను ఏర్పర్చుకొని కూరగాయాల సాగుచేసి మన జిల్లాలో స్వయం సమృద్ధి సాదించా లన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



-ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న



# రైతన్నల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

: మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త

అప్పుల బాధ ఒక వైపు మరో వైపు ప్రస్తుతం పండించే పంటకు కరెంటు రాక సాగునీరందక మనస్థాపానికి గురైన ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన సంఘటన బుదవారం నల్లబెల్లి మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కాగా గురువారం మృతుడు సునావత్ నవీన్(27) కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సాను భూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ సాగునీరు సరిగ్గా లేక కరెంటు రాక పెట్టుబడి పెట్టి పంట చేతికి రాకపోవడంతో నవీన్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం బాదాకరమన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల ఉసురు తీస్తుంద న్నారు. నీళ్ల సరిగ్గా లేక, కరెంటు సరిగ్గా రాక పంటలు సరిగ్గా పండక రైతన్నలను ఆగం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి నవీన్ కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు చందాలు వేసుకొని ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకోవడానికి డీఈల, ఏఈల చుట్టు తిరిగే పరిస్థితి మళ్లీ ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వంలో పలు కారణాల చేత నష్టపోయిన రైతులను పరామర్శించడానికి స్వయంగా కేసిఆర్ మన నియోజక వర్గానికి రావడం, ఎకరాకు రూ.10వేల నష్టపరిహారాన్ని ఇప్పించడం జరిగిందన్నారు. వడగండ్లతో, కరెంట్ లేక, సాగునీరు అందక, రోగంతో నష్ట పోయిన ప్రతి పంటను సర్వే చేయించి రెండింతల నష్ట పరిహాన్ని చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇసుక దోపిడీకి అడ్డేది..?

-వాగులు వంకలు వదలని అక్రమార్కులు

-నామమాత్రంగా వ్యవహరిస్తున్న అధికారులు

-అక్రమంగా డంపు చేసుకుంటున్న వ్యాపారులు

ప్రభాతవార్త-పరకాల:

ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా కొనసాగుతోంది. వాగులు వంకలు వదల కుండా అక్రమార్కులు యథేచ్ఛగా సొమ్ము చేసు కుంటున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. పరకాల చలివాగు నుంచి ఇసుక దోపిడికి పాల్పడుతున్నారు. తవ్వుకున్నోళ్లకు తవ్వుకున్నంత అన్నట్టు వాగులు వంకలను కూడా వదలడం లేదు. సులభంగా డబ్బులు సంపాదించుకోవడం కోసం ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. పట్టణ శివారుల్లో జనసంచారం లేకుండా ఉండే ప్రాంతాల్లో ఇసుకను నిల్వ చేస్తున్నారు. ఇక్కడ నిల్వ చేసుకున్న ఇసుక అర్థరాత్రి మధ్య ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. నంబర్‌ప్లేట్లు లేని ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహనానికి నంబర్ ప్లేట్ లేకుంటేనే పోలీసులు ఆపి జరిమానా విధిస్తారు. కార్డన్ సెర్చ్‌లు నిర్వహించిన సమయంలోనూ రిజిస్ట్రేషన్ లేని వాహనాలుంటే వాటిని అక్కడికక్కడే సీజ్ చేస్తారు. కానీ, నంబర్ ప్లేట్లు కూడా లేని ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కనీసం మందలించే నాథుడే లేదని పట్టణ ప్రజలు సంబంధిత అధికారులపై విమర్శల వర్షం కురి పిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణపై స్పందించకుంటే వాగులు కనుమరుగై పోయి భూగర్భజలాలు అడుగంటి జీవకోటికి నీరు దొరకని పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. దీనికి దృష్టిలో పెట్టుకోవాల్సిన బాధ్యత మాత్రం సంబంధిత అధికారుల మీదే వుందని మేధావులు అంటున్నారు. చలివాగు నుండి అక్రమంగా తరలించే అక్రమార్కులను కట్టడి చేయడంలో సంబంధిత శాఖ విఫలమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.





**కొరవడిన అధికారుల పర్యవేక్షణ...**

అక్రమ ఇసుక రవాణాపై అధికారులు పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇసుకసురులు రెచ్చిపోయి అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుకసురులపై ఉక్కు పాదం మోపి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

-31 వరకు వడ్డీపై 90శాతం రాయితీ

-పట్టణ ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మున్సిపల్ కమిషనర్ నర్సింహ



పరకాల, మార్చి 28, ప్రభాతవార్త

ప్రజలందరూ పన్నులు చెల్లించి ప్రతి ఒక్కరూ మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నర్సింహ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి, నల్లాల తదితర పన్నులు సకాలంలో చెల్లిస్తేనే ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఈ నెల 31వరకు తప్పకుండా ప్రతి ఒక్కరూ ఇంటి తదితర పన్నులన్నీ చెల్లించాలని సూచించారు. లేదంటే జరిమానాలతో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆస్తి పన్నులు తప్పనిసరిగా ఈ నెల 31 లోపు ప్రతి ఒక్కరూ చెల్లించాలని సూచించారు. నల్లా పన్నులు చెల్లించకుంటే నల్లా కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఆస్తి పన్నులు బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 31 వరకు 90శాతం వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటివరకు బకాయి ఉన్న ఆస్తి పన్నుపై ఎంత వడ్డీ ఉందో దానిలో 10శాతం మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వడ్డీ రాయితీని ప్రజలందరూ అందిపుచ్చుకోని డబ్బులు ఆదా చేసుకోవచ్చన్నారు. ఇంటింటికి వచ్చే మున్సిపల్ సిబ్బందికి ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. గడువు దాటితే రాయితీ వర్తించదని, పన్నుతో పాటు వంద శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# ప్రజలకు న్యాయం చేయాలి...

- మల్టీ జోన్ - 1 ఐజి శ్రీ ఏ.వి రంగనాథ్- లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం

- పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సిబ్బంది సమీష్టిగా విధులు నిర్వహించాలి...

- ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి.. - ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి...



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రజలకు పోలీసు అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీసులు ప్రజల మన్ననలు పొందుతారని మల్టీ జోన్ - 1 ఐజి ఏ.వి. రంగనాథ్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే గారితో కలిసి పోలీసు అధికారులతో లోక్‌సభ ఎన్నికలతో పాటు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భండా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐజి గారికి వివరించారు. అనంతరం ఐజి ఏ.వి. రంగనాథ్ గారు మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలిసు అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు దిగితే కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించారు. అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఐజి గారు పెర్కొన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ ఉన్న కేసులు, సివిల్ కేసులలో, ఎస్‌ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్న ఐజి గారు లాంగ్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వరావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు, ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# డీసీఎంలో ప్రయాణిస్తున్న వారిపై తేనెటీగల దాడి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

డీసీఎం వాహనంలో ప్రయాణిస్తున్న వారిపై తేనేటీగలు దాడిచేసిన ఘటనలో 25మంది గాయపడిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి సమీపంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం సమయంలో హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేటకు చెందినవారు మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకుని తిరిగి వస్తుండగా వరంగల్ -హైదరాబాద్ జాతీయ రహదారి రఘునాథపల్లి సమీపంలో అకస్మాత్తుగా డీసీఎంలో ప్రయాణిస్తున్న వారిపై తేనె టీగలు దాడిచేశాయి. 25మంది ప్రయాణీకులు గాయపడగా వారిని చికిత్సనిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు కూడా ఉండ డంతో జనగామ మాత శిశు ఆస్పత్రిలో వైద్యులు వారికి ప్రత్యేక చికిత్సను అంది స్తున్నట్లు తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# భగీరథ...నాసిరకం కథ !



-ఇసుకకు బదులు కంకర చూర

-నాట్ ఫర్ సేల్ సిమెంట్ వాడకం





ప్రభాతవార్త-పరకాల:

పరకాల పురపాలక సంఘం పరిధిలోని పాత ట్యాంక్ పక్కన నిర్మించిన మిషన్ భగీరథ ప్రహరి గోడ నిర్మాణం నాసిరకంగా జరుగుతోంది. ఆ గోడ నిర్మాణానికి ఇసుక బదులుగా కంకర చూర వాడుతున్నారు. అంతేకాకుండా నాట్ ఫర్ సేల్ అనే సిమెంట్‌ను వాడుతున్నారు. ఆ పనులలో నాణ్యత లోపిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. సదసు కాంట్రాక్టర్ దాంతో నాసిరకం పనులు చేస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరకాలలో పూర్వం ప్రథమంగా నిర్మించిన వాటర్ ట్యాంక్(పాతది) కొన్ని సంవత్సరాలుగా పరకాల మొత్తానికి నీరు సరఫరా చేసేది. అది ఇప్పటికీ చెక్కు చెదరకుండా నిలబడే ఉంది. ఇటీవల నిర్మించిన భగీరథ ట్యాంకుల వద్ద ప్రహారీ గోడ నిర్మించాలనే నిబంధన ఉంది. ఇదే అదునుగా కాంట్రాక్టరులు కబ్జా పక్క పనులు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని జనం ఆరోపిస్తున్నారు. అలాంటి నాసిరకం పనులతో నిర్మాణాలు జరుగుతున్న పర్యవేక్షణ లేకపోవడం పట్ల జనం రాజుల సొమ్ము రాళ్ళపాలు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. కాగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక ధర రూ.8వేలు ఉండగా కంకర చూర రూ.3వేలకే లభిస్తుండడంతో నాసిరకం పనులు చేస్తున్నారని జనం ఆరోపిస్తున్నారు.

# అనుమతివున్న తుపాకులను పోలీస్టేషన్‌లో అప్పగించాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రభుత్వం అనుమతులు ఉన్న తుపాకులను స్థాని పోలీస్టేషన్‌లో అప్పగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల తేదిలను ఎన్నిక కమీషన్ ప్రకటించడంతో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుదాల చట్టాన్ని అనుసరించి వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు ఉన్న తుపాకులను కలిగి ఉన్న వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు, తమ వద్ద ఉన్న తుపాకులను స్థానిక పోలీస్టేషన్‌లో అప్పగించాలని, ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని, వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 201 అనుమతి ఉన్న తుపాకులు వున్నాయని, ఇందులో హనుమకొండ జిల్లాలో 131, వరంగల్ జిల్లాలో 52, జనగామ జిల్లాలో 18 అనుమతులు ఉన్న తుపాకులు ఉన్నాయని పోలీస్టేషన్‌ల్లో అందజేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి అందజేయబడుతుంది. అలాగే జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్న వారికి మినహాయింపు ఉంటుందని వరంగల్ పోలీస్ కమీషనర్ వెల్లడించారు.



-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా

# రైతులు ఉద్యానవన పంటల్లో సాంకేతిక సూచనలు పాటించాలి

మహబూబాబాద్,మార్చి28,ప్రభాతవార్త

జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న గురువారం జిల్లాలోని కురవి, సీరోలు, డోర్నకల్, మహబూబాబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆయిల్‌ఫామ్, మామిడి, జామ, డ్రాగన్‌ఫ్రూట్, కూరగాయాల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉద్యానవన పంటల్లో తీసుకోవాల్సిన సాంకేతిక సూచనలను వివరించారు. జిల్లాలో 6,631ఎకరాల్లో రైతులు ఉద్యానవన పంటలను సాగుచేస్తున్నారని ప్రస్తుత మార్చి, ఏప్రిల్ నెలలో పలు ఉద్యానవన పంటల సాగు వలన లాభం కలుగుతుందన్నారు. జిల్లాలో రైతులు డిమాండ్ ఉన్న ఆయిల్‌ఫామ్, ఉద్యానవన పంటలు, కూరగాయాల సాగు, పూలసాగు తదితర వాటిని సాగుచేసి రైతులు నికర ఆధాయాన్ని పొందాలన్నారు. రైతులకు వర్మికాంపోస్ట్, వేపపిండి, కానుగపిండి, వేప నూనే వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో వంగ, టమాట, మిర్చి, బీర, బెండ, సొర తదితర పంటల సాగు విధానాన్ని కూడా తెలియజేశారు. ఆధునిక పద్ధతుల్లో చేపట్టాలని తెలిపారు. రైతు ఉత్పత్తి సమాఖ్యలుగా ఏర్పడి పంట కాలనీలను ఏర్పర్చుకొని కూరగాయాల సాగుచేసి మన జిల్లాలో స్వయం సమృద్ధి సాదించా లన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



-ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న



# జనగామ వార్త



## ప్రశాంతంగా కొనసాగుతున్న పదవతరగతి పరీక్షలు

**జనగామ టౌన్, మార్చి28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు. గురువారం జిల్లావ్యాప్తంగా 41పరీక్షా కేంద్రాలలో జరిగిన జీవశాస్త్రం పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 6,698మందికి గాను 6,692మంది విద్యార్థులు హాజరుకాగా, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా. 99.91శాతంగా ఉందని కలెక్టర్‌కు వివరించారు. అలాగే ప్రైవేటు విద్యార్థులు ఐదుగురు విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ అధకిఆరి నర్మెట, తరిగొప్పుల, చిల్పూర్ మండలాల్లో గల ఐదు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష సరళిని పర్యవేక్షించారు. అలాగే ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లా వ్యాప్తంగా 7పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించినట్లు తెలిపారు. పరీక్షాకేంద్రాల సందర్శనలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము వెంట అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తన భూమి పట్టా చేయాలని నడుచుకుంటూ వచ్చి వినతిపత్రం అందచేత



**బచ్చన్నపేట, మార్చి28 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పాకాల పోషయ్య అనే రైతు కొన్నె రెవెన్యూ 161 సర్వేనంబర్‌లో నాలుగు ఎకరాల్లో గత అరవై ఏళ్ల నుంచి భూమిని దున్నుతూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఆ భూమిని గతంలో పట్టా చేయాలని అధికారులను అడిగితే నాలుగు లక్షల రూపాయలు లంచం అడిగారని ఆయన తెలిపారు. ఏమిచేయలేని పరిస్థితుల్లో పోచయ్య కొన్నె గ్రామం నుంచి బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయానికి నడుచుకుంటు వచ్చి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాసీంకు వినతిపత్రం అందించారు. వినతిపత్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పట్టా అందించాలని కోరారు. కాగా, వినతిపత్రం అందించిన వెంటనే డిప్యూటీ తహసీల్దార్ ఖాసీం, ఆర్ఐలు మున్వర్‌ల్లా శ్రీనివాసరావు కొన్నె గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. విచారణ చేసిన రికార్డులను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

**బచ్చన్నపేట, మార్చి28 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన నడిమింటి బాలరాజు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి దాత కోడూరు శివకుమార్‌గౌడ్ రూ.5వేలు ఆర్థికసాయంను గురువారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మల్ల నర్సమ్మ, నాయకులు సిద్దిరాములు, ఆగయ్య, రమేష్‌రెడ్డి, బాలస్వామి, అంజయ్య, బాలయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## విధులపట్ల అంకితభావమే పదవికి వన్నె తెస్తుంది



**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విధులపట్ల అంకితభావమే పదవికి వన్నె తెస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు అధికారుల దంపతులను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్యప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌లు సతీసమేతంగా పాల్గొనడంతో పలువురు అధికారులు సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికే గానీ మనసుకు కాదన్నారు. సమాజ సేవలో పాల్గొని తరించాలన్నారు. ప్రభుత్వం తరుపున ఎటువంటి సహకారం కావాలన్నా నేరుగా కలవ వచ్చున్నన్నారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఆనందంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం కేయూ అధికారులకు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యుజీసీ, కేయూ నియమ నిబంధనల ప్రకారం కాకుండా అక్రమంగా విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థినిల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ మెమోలు ఇవ్వను అని బెదిరిస్తున్నారని, యుజీసీ, యూనివర్సిటీ నిబంధనలు తుంగలో తొక్కి చట్టవిరుద్ధంగా ఫీజులు దోపిడి చేస్తున్నారని, అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో అగౌరవంగా మాట్లాడుతున్నారని, వెంటనే యూనివర్సిటీ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అక్రమంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి విద్యార్థులకు చెల్లించాలన్నారు. కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరునెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అదేవిధంగా కళాశాలలో ఇప్పుడు నూతనంగా ఫాదర్ కొలంబో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేశామని ఒకే బిల్డింగ్‌లో రెండుసంస్థలు ఎలా నడుపుతారని విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. విద్యాహక్కుచట్టం 2009ప్రకారం పాఠశాల




ఏర్పాటు చేసుకునేందుకు నిబంధనలు లేవని విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ అధికారులు సమస్యలు పరిష్కారం చూపని యెడల రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా చరణ్, కార్యదర్శిగా హరీష్, ఉపాధ్యక్షులుగా రోహిత్, మహేందర్, సహాయ కార్యదర్శిగా శృతి సంగీత, రక్షిత, కమిటీ సభ్యులుగా శ్రీకాంత్, ప్రణయ్, ప్రవల్లిక, సాగర్ విష్ణులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సందీప్, జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, రాథోడ్ జిల్లా కమిటీ సభ్యుడు ఆర్య పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయం



**మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**జనగామ టౌన్, మార్చి28 ప్రభాతవార్త :**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు ఖాయమని డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా వారికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలమీద ప్రజాస్వామిక హక్కుల కోసం అనేక సందర్భాలలో పోరాటం తెలిపిన ఉద్యమకారుడు కాంగ్రెస్‌పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి గురువారం అధిష్టానం గుర్తించి భువనగిరి టికెట్ ఇవ్వడం జరిగిందని, వారి విజయంకోసం కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టకోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త కంకణ బద్దులై పార్టీ విజయానికి కృషచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని, అనతి కాలంలోనే ఆరు గ్యారంటీలను విజయవంతంగా పూర్తిచేసి తెలంగాణ ప్రజల హృదయాలలో మరిచిపోలేని చిరస్మరణమైనటువంటి స్థానం సంపాదించుకున్న రేవంత్‌రెడ్డి పనితీరు, అనునిత్యం ప్రజలకోసం పనిచేస్తున్నారన్నారు. అలాంటి మంచి నాయకుడి నాయకత్వంలో రాష్ట్రంలో 14పర్లమెంట్‌స్థానాలు గెలుస్తామని కార్యకర్తలు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**– బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరిక..:**

జనగామ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు దాదాపు 200మంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో పెద్దరాంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం, ఎల్లంల గ్రామంలో జనగామ వీరేందర్‌రెడ్డి, జనగామ కౌన్సిలర్ అరవింద్, గ్రామశాఖ అధ్యక్షులు ఎండి.రహీం, వార్డుసభ్యులు పల్లె వెంకటేష్, పల్లెసురేష్, బుర్ర రాజశేఖర్, గ్రామ ఉపాధ్యక్షులు కలకుంట్ల శ్యామ్, యూత్ అధ్యక్షులు అర్జున్, జనగామ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండ లక్ష్మీ వెంకటేష్, కొంతం వెంకటేష్, బీరు మధు, అంబె సత్యనారాయణ, సబ్బాని పరమేష్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మండల ఇన్‌చార్జి లింగాల నర్సిరెడ్డి సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, జనగామ ఉమాపతి, బొట్లనర్సింగరావు, షరీఫ్, బడికె కిష్టస్వామి, హన్మంతరెడ్డి, శ్రీను, దుర్గేష్, ప్రకాష్, రహీం, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డుసభ్యులు సురేష్, వెంకిర్యాల గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, రవి, బీరు సత్యనారాయణ, లక్ష్మణ్ ప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్వాద్‌పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**జనగామ, మార్చి28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ పూలే భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశంను ధర్మ సమాజ్వాద్ పార్టీ (డీఎస్‌పీ) జనగామ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో నూతన డీఎస్‌పీ కమిటీని ఎన్నుకుని రానున్న నెలరోజులు మహనీయులైన అంబేద్కర్, పూలే జయంతికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా గొల్లపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా సందీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోనాసి పవన్‌కళ్యాణ్, టేకులపల్లి రవి, కోశాధికారిగా నాగిళ్ల కిట్టయ్య, కార్యదర్శిగా ఇరుగు బాబు, గొలుకొండ ఉమ, ఇనుముల ప్రశాంత్, కొల్లపూరి రవి, సోషల్‌మీడియా ఇన్‌చార్జులు పాకాల రవి, కార్యవర్గ సభ్యులుగా అనిల్‌కుమార్, గజ్జెల నవీన్, రవి, రాజు ఎన్నికయ్యారు. సమావేశంలో డీఎస్‌పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారపు ప్రకాష్‌పై దాడి చేసిన నిందుతులపై

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ధర్మారపు ప్రకాష్‌పై(దళిత యువకుడు) దాడి చేసిన దుండగులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని,దాడిలో పాల్గొన్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని దళిత రత్న కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ డిమాండ్ చేశారు.తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు ప్రకాష్ నర్సంపేట పట్టణానికి చెందిన యువతితో చదువుకునే రోజుల నుండి ప్రేమించుకుంటున్నారు. ఇది తెలిసిన యువతి తండ్రి గత కొన్ని నెలల క్రితం ప్రకాష్‌ను బెదిరించి పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు.కొన్ని రోజుల క్రితం అమ్మాయి సెల్‌ఫోన్ నుండి నర్సంపేటకు రమ్మంటూ తండ్రి మెసేజ్ పంపించగా ప్రియురాలే మెసేజ్ పంపించిందని నర్సంపేటకు




వచ్చిన యువకున్ని అమ్మాయి తండ్రి మరియు కొద్దిమందితో కలిసి విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూకొట్టారు.హనుమకొండలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ప్రకాష్‌ను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించి జరిగిన వాస్తవం తెలుసుకున్నారు. దుండగులు కొడుతున్న దెబ్బలకు తాళలేక ప్రకాష్ స్పృహ కోల్పోగా మంచినీళ్లు తాపిస్తూ కాళ్లు చేతులపై కొట్టి పని చేయకుండా చేశారు.ప్రకాష్ చనిపోతాడని భావించిన వారు 100 ఫోన్ చేస్తున్నాం మా ఇంటికి దొంగతానికి వచ్చానని చెప్పాలని లేదా చంపేస్తామని బెదిరించారని ధర్మరపు ప్రకాష్ తెలిపారు. ధర్మారపు ప్రకాష్‌ను విచక్షణా రహితంగా కొట్టిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్, నాయకులు విజయ్ కుమార్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వీర ప్రకాష్, దళిత రత్న అందే రవి, విద్యార్థి సంఘం నాయకులు నరేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుట్టపాక రవి

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త



నర్సంపేట బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరం కోసం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పుట్టపాక రవి, ఉపాధ్యక్షులుగా కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు కిరణ్‌కుమార్, సంయుక్తకార్యదర్శులుగా బొట్ల పవన్, నాగుల రమేష్, కంసానీ అశోక్, కోశాధికారిగా పోనుగోటి అజయ్, ఈసీ మెంబర్స్‌గా తిరుమల్‌చౌహాన్, బొడ్డుపెల్లి అజయ్, మాంకాలి ప్రభాకర్, నందగిరి రజినీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా రవీందర్‌రావు

### -విధేయతకు పట్టం కట్టిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా తక్కళ్లపల్లి రవీందర్‌రావును నియమిస్తూ పార్టీ అదిష్టానం ఆదేశాలు జారిచేసింది. నర్సంపేట డివిజన్‌లోని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు పత్రికా రంగంలో పనిచేస్తూనే 1999లో ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రోత్సాహంతో రాజకీయ అరంగేట్రం చేశారు. నాటి నుంచి నేటి వరకు రవీందర్‌రావు దొంతి మాధవరెడ్డి విధేయునిగా పార్టీలో పనిచేస్తున్నారు. ఖానాపురం సొసైటి చైర్మన్‌గా రెండు సార్లు పదవి చేపట్టిన రవీందర్‌రావు అదే ఖానాపురం మండల పరిషత్ అధ్యక్షునిగా ఐదేళ్లు కొనసాగారు. రాజకీయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని నియోజకవర్గ నాయకునిగా ఎదిగాడు. ప్రతి సారి జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఆయన దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ఎంతో కృషి చేశాడు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన సేవలను గుర్తించిన అదిష్టానం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడంతో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రవీందర్‌రావు జిల్లా నాయకునిగా ఎదగడం ఎంతో హర్షనీయమని పలువురు అంటున్నారు.

## గీతాంజలి స్కూల్‌లో స్కాలర్‌షిప్ టెస్ట్

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త



గీతాంజలి డిజి స్కూల్‌లో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థుల యొక్క ప్రతిభా పాటవాలను గుర్తించి స్కాలర్ షిప్ ఇవ్వటానికి,మెరిటోరియస్ విద్యార్థులను స్కాలర్ షిప్ టెస్ట్ వ్రాయడానికి ఆహ్వానిస్తున్నామని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుబ్బారావు తెలిపారు.స్కాలర్‌షిప్ పరీక్ష వివరాలు,ఈ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ మొత్తం ప్రవేశ రుసుము రూ.10,000 తగ్గింపు.3వ తరగతి నుండి 10వ తరగతి వరకు,టాప్ త్రీ విద్యార్థులకు 2014-2025 విద్యాసంవత్సరం స్కూల్ ఫీజులో మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది.పరీక్షలో 70% కంటే ఎక్కువ సాధించిన విద్యార్థులు స్కాలర్ షిప్ కోసం అర్హులవుతారు.ఫస్ట్ ప్రైజ్-స్కూల్ ఫీజులో 50%,10,000 అడ్మిషన్ ఫీజు, 2వ బహుమతి-స్కూల్ ఫీజులో 30%,10,000 ప్రవేశ రుసుము. 3వ బహుమతి-స్కూల్ ఫీజులో 20%,10,000 అడ్మిషన్ ఫీజు.పరీక్ష నిర్వహించే స్థలం గీతాంజలి డిజి స్కూల్, అయ్యప్ప ఆలయం ఎదురుగా,వరంగల్ రోడ్, నర్సంపేట.క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి విద్యార్థి వివరాలను టైప్ చేసి సబ్మిట్ బటన్ నొక్కండి.పరీక్ష నిర్వహణ తేదీ మరియు సమయం 31 మార్చి,2024(ఆదివారం) ఉదయం 9:00నుండి మధ్యాహ్నం 12.30వరకు నిర్వహించబడును.ఫలితాలు విడుదల తేదీ ఏప్రిల్ 7, 2024(ఆదివారం) రిజిస్ట్రేషన్ కోసం 7780121736, 7732071452 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉప్పరపల్లి పాఠశాలకు ప్రథమ స్థానం

చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. ఇటీవలే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ విధానంలో పలు అంశాలపై పోటీలు నిర్వహించిందన్నారు. ఇందులో పాల్గొన్న పాఠశాల విద్యార్థి వెల్దె ఆకాష్, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడని ఇందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు తమకు తెలపడం జరిగిందన్నారు. ఇందుకు గాను త్వరలోనే రూపాయలు 4వేలతో పాటు ప్రశంస పత్రాలు అందుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రథమ స్థానం పొందిన విద్యార్థి ఆకాష్‌కు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు మమతను జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి ఫోన్‌లో అభినందించిందన్నారు. అలాగే మరో రాత్రికి రాత్రే నేను మిలియనర్‌గా మారితే ఆ డబ్బును ఎలా వినియోగిస్తారు అనే అంశంపై 8వ తరగతి విద్యార్థిని కీర్తన ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు బహుమతిగా రూ.2వేలు అందుకోగా గైడ్ టీచర్‌గా వ్యవహరించిన మాధవిని అభినందించారన్నారు. కాగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు రావడం పట్ల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, సుందర్, మురళి, రవీందర్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 28, ప్రభాతవార్త



మండలంలోని రెడ్లవాడ వాస్తవ్యులు సుంకరబోయిన కేతమ్మ కుమారస్వామి కూతురు దివ్య-అనిల్ వివాహ వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ ఎంపిపి ఆవుల చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల మహిపాల్‌రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, రావుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త



బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండాల మధన్‌కుమార్‌కి శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బస్కే నాగరాజు, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు జన్ను అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చింత సామ్యూల్,నర్సంపేట నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ మదన్ కుమార్‌కి పుష్పగుచ్ఛంతో పాటు శాలువ కప్పి సత్కరించారు. బహుజనవాదం ముందుకు తీసుకుపోవడానికి నా వంతుగా మీతో పాటు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా మదన్ కుమార్ అన్నారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థిని గెలిపించుటకు అందరు కూడా కలిసి చేయాలని మదన్ కుమార్ పిలుపునిచ్చారు.

## బిల్లు కట్టలేదని ప్లాంట్‌కు విద్యుత్ నిలిపివేత

చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త



బిల్లు కట్టలేదని విద్యుత్ అధికారులు వాటర్‌ప్లాంట్‌కు సరఫరా నిలిపివేసిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ఏర్పడింది. దీని మీదనే గ్రామస్తులు ఆధారపడి త్రాగునీటిని వినియోగించుకుంటారు. కాగా ప్లాంట్‌కు ఉన్నటువంటి విద్యుత్ బిల్లును చెల్లించలేదని అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారని స్థానికులు పేర్కొన్నారు. దీంతో వాటర్‌ప్లాంట్ రెండు రోజులుగా మూతపడే దర్శనమిస్తుందంటున్నారు. కాగా ప్లాంట్ మూతపడి రోజులు గడుస్తున్నా అధికారులు కానీ గ్రామపంచాయతీ కాని పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం వేసవికాలంలో నీటి వాడకం అధికంగా ఉండటమే గాక శుభకార్యాలు సైతం జరుగుతుండటంతో త్రాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నామంటున్నారు. గత్యంతరం లేక ఇతర గ్రామాల నుండి వాటర్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ బిల్లు చెల్లించి ప్లాంట్ తిరిగి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మంత్రిని కలసిన ఐఎన్‌టియుసి నాయకులు

**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గురువారం ఐఎన్‌టియుసికి చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్‌గా కార్మిక నేత బి జనక్‌ప్రసాద్‌కు కేటాయించటం పట్ల హర్షం వ్యక్తం చేసి దన్యవాదములు తెలిపారు. సింగరేణిలో కార్మికులు ఎదుర్కోంటున్న అనేక సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుటకు కృషి చేయాలని ఐఎన్‌టియుసికి చెందిన కేంద్ర కమిటీ



నాయకులు పసునూటి రాజేందర్, రఘుపతిరెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శేషారత్నం, భూపాలపల్లి ఏరియాకు చెందిన నాయకులు జోగ బుచ్చయ్య, రత్నం సమ్మిరెడ్డి, రాజేష్‌ఠాకూర్, బొడ్డ అశోక్, హుస్సేన్, బి మధుకర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, కుడుదుల శంకర్, అలీం, ఫిట్ సెక్రటరీ బండి శ్రీనివాస్, చక్రపాణి, సంపత్‌రావు, మండ శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా పిప్పాల రాజేందర్

**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**



కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ భూపాలపల్లి నియోజక వర్గ కో ఆర్డినేటర్‌గా భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్‌ను నియమించారు. ఈ మేరకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాతపాల్ సమక్షంలో నియామక పత్రాలను పిప్పాల రాజేందర్‌కు అందజేశారు. కాగా ఆయన నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు.

## అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిద్దాం

**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**



టిఎస్‌యుటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో అప్పారి వెంకటస్వామి వర్థంతి కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నక్క తిరుపతి మాట్లాడుతూ త్యాగాల పునాదులపైననే ఏ ఉద్యమాలైన నిర్మించబడతాయని అన్నారు. పునాదులు గట్టిగా ఉంటే భవనం బలంగా ఉంటుందని ఏపియుటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్ 18 సంవత్సరాల పాటు సర్వీస్‌ను త్యాగం చేసి జీవితాన్నంత ఉద్యమానికి అంకితం చేసిన ఘనత వెంకటస్వామికి దక్కుతుందని అన్నారు. సమయపాలనలో ఆర్థిక క్రమశిక్షణలో మిలిటెంట్ పోరాటంలో నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. రీ గ్రూప్ స్కేల్ సాధనలో, ఉపాధ్యాయులకు సెలవులను సాధించటంలో, హెచ్ఆర్ఎ పెంపులో, ఎస్ఎస్ఎ సాధించటంలో ప్రతి ఫలితంలో అప్పారి కృషి ఉందన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని ప్రతి యూటిఎఫ్ కార్యకర్త సంఘ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రామయ్య, రమాదేవి, సురేందర్, తిరుపతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జెడ్పిటిసి సాగర్

**చిట్యాల, మార్చి 28, (ప్రభాతవార్త)**



మండలం లోని జూకల్ మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి రాజయ్య మొదటి వర్ధంతి గురువారం జరిగింది. కుటుంబ సభ్యులను జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపీటీసీ జంబల తిరుపతి, నాయకులు పువ్వాటి వెంకటేశ్వర్లు, గుర్రం మహేందర్, చాడ ఆనంద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటియు జిల్లా అధ్యక్షులుగా బందు సాయిలు


**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**



సీఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బందు సాయిలు ఎన్నికయ్యారు. పట్టణంలోని సీఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంకు కంపేటి రాజయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్ హాజరయ్యారు. ఉపాధ్యక్షులుగా కంపేటి రాజయ్య, జయప్రద, రాజబాబు, కార్యదర్శిగా చెన్నూరి రమేష్, సహాయ కార్యదర్శిగా ఆకుదారి రమేష్, ఆడప సంతోష్, కోశాధికారిగా కొండ లక్ష్మితో పాటు 23 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ

**చిట్యాల, మార్చి 28, (ప్రభాతవార్త)**



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తీగల రాజు భార్య అనిత ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గురువారం పరామర్శించి ఓదార్చారు. పిల్లలకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ జిల్లా, మండల నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, కర్రె అశోక్ రెడ్డి, పుల్లూరి సతీష్, పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, కానుగుల కొమురయ్య, ఎల్‌పని కుమార్, మోత్కూరి సంతోష్, ఆకాష్, కుమార్, స్కైలాబ్, వీణవంక శ్రీదేవి, కోడెల రాజమల్లు, నందకుమార్ తదితరులు ఉన్నారు.

## ఫీజు పెంచి నిరుద్యోగులపై అధిక భారం

**చెన్నారావుపేట, మార్చి 28, (ప్రభాతవార్త)**

టెట్ ఆన్‌లైన్ పరీక్ష ఫీజు పెంచడం వల్ల ప్రభుత్వం నిరుద్యోగులపై అధిక భారం మోపుతుందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ అర్హత కోసం ముందస్తుగా టెట్ పరీక్షను నిర్వహిస్తుందన్నారు. ఇందుకు ఒక్కో పేపర్‌కు రూపాయలు వెయ్యి పెంచడం వల్ల సామాన్య యువత చెల్లించుకోలేని పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగులను యువకులను విద్యార్థులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా ఫీజులు పెంచడం సరికాదన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి పాత విధానంలోనే ఫీజులు ఖరారు చేసి పరీక్షలు నిర్వహించాలన్నారు. లేని పక్షంలో విద్యార్థుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామన్నారు.

## మున్సిపాలిటిలో కంట్రోల్ రూం ఏర్పాటు

**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబందించిన లీకేజీ, ఇతర సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూంను ఏర్పాటు చేయటం జరిగిందని కమీషనర్ రాజేశ్వర్‌రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో లీకేజీలు, ఇతర సమస్యలు ఉన్నచో 8978180036 ఫోన్ చేసి తెలియపరచాలని కోరారు.

## మూడనమ్మకాలను నమ్మి మోసపోవద్దు

**దుగ్గొండి, మార్చి 28, (ప్రభాతవార్త)**

గ్రామాల్లో ప్రజలు మూడనమ్మకలను నమ్మి మోసపోవద్దని రూరల్ సిఐ రాజగోపాల్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు నిండని చిన్న పిల్లలకు పెళ్ళిల్లు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. మద్యం తాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. గ్రామాల్లో క్షుద్రపూజలను నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పరమేష్, పోలీసులు వీరస్వామి, రవీందర్, పూర్ణ పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

**భూపాలపల్లి, మార్చి28, (ప్రభాతవార్త)**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో నాయకులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ తెలిపారు. ఈనెల 31న బ్రాంచీ కమిటీ ఆధ్వర్యంలో పుల్ టైం ట్రేడ్ యూనియన్ తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6.30 వరకు ఇల్లందు క్లబ్‌లో నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో కార్మిక చట్టాలు, లేబర్ కోడ్లు అనే అంశంపై, కార్మిక వర్గం ఎదుర్కోంటున్న సవాల్లు, నాయకత్వ భాద్యతలు, మతం, మతోన్మాదం లౌకిక వాదం కేంద్రంలో అమలవుతున్న హిందుత్వ ఎజండా, సింగరేణి రిటైర్డ్ కార్మికుల బెనిఫిట్స్ విధానాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. వివిధ హోదాల్లో పనిచేస్తున్న బ్రాంచీ కమిటీ, ఫిట్ కమిటీ, ఇతర కమిటీ సభ్యులు సుమారు 120 మందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒక రోజు శిక్షణ తరగతులకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# మూఢనమ్మకాలను నమ్మవద్దు

## -గార్ల బయ్యారం సిఐ రవికుమార్

గార్ల, మార్చి28 (ప్రభాతవార్త):

కంప్యూటర్ యుగంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తు ముందుకు వెళ్తున్న తరుణంలో గ్రామాలలో మంత్రతంత్ర, మూఢనమ్మకాలను నమ్మవద్దని, మూడనమ్మకాల రహిత గ్రామాలగా తీర్చిదిద్దడానికి యువత కృషి చేయాలని గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ అన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఎస్సై ఎన్ జీనత్‌కుమార్ ఆద్వర్యంలో బుధవారం సాయంత్రం మండల పరిధి చిన్నబంజరా గ్రామంలో జాగృతి పోలీస్‌కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా కళాజాత బృందం సైబర్‌నేరాలు, ముఢనమ్మకాలు, రోడ్డుభద్రత, గుడుంబా నియంత్రణ, గంజాయి నియంత్రణ, పలు విషయాలపై పాటల రూపంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సిఐ మాట్లాడుతు చిన్నతనం నుండియే చదువు, క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, భవిష్యత్‌పై లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా నడవాలని కోరారు. అవగాహన లోపంతో పిల్లలు చెడువ్యసనాలతో పక్కత్రోవలో నడుస్తున్నారని, దీంతో భవిష్యత్ అందకారం అవుతుందని, సెల్‌ఫోన్ అవసరనిమిత్తమే వాడాలని అతిగా వాడటం, ఆన్‌లైన్‌గేమ్‌ల జోలికి వెళ్ళరాదని దీంతో భ్యాంకుఖాతా నుండి డబ్బులను మోసపోవడం జరుగుతుందని, పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామంలోని యువత సమాజ అభివృద్దిలో భాగస్వాములు కావాలని, గ్రామంలో చెడువ్యసనాలకు భానిస కాకుండా వాటి వల్ల కలిగే నష్టాలను వివరించి అవగాహణ కల్పించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీస్‌వారికి సమాచారం అందించాలని, గ్రామాలు మద్యపానం, చెడువ్యసనాలు, ముఢనమ్మకాలవైపు నమ్మకాలు పెంచుకోకుండా మంచి గ్రామాలుగా మర్చిందుకు పోలీస్‌వారితో సహకరించి అభివృద్దికి పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, తదితరులున్నారు.



# బిజెపి నూతన మండల కమిటి ఏకగ్రీవం

గార్ల, మార్చి28 (ప్రభాతవార్త):



భారతీయ జనతాపార్టి మండల నూతన కమిటిని ఏకగ్రీవం చేసినట్లు పార్టి జిల్లా అద్యక్షులు వైవి వెంకటేశ్వరావు తెలిపారు. గురువారం స్ధానిక మండల పార్టి కార్యాలయంలో మండల అద్యక్షులు జంపాలశ్రీను అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా మండల జనరల్ సెక్రటరీగా గుగులోత్ దేవా, జనరల్‌సెక్రటరీ, కోశాధికారిగా అజ్మీర రాము, ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కత్తి రాజేష్, ఉపాద్యక్షులు, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌గా ఎడ్ల రాజశేఖర్, కార్యదర్శులుగా బాణోత్ చిరంజీవి బాణోత్ వెంకన్న, ఎస్టి మోర్చా మండల అద్యక్షులు వాంకుడోత్ వీర్యానాయక్, మండల మహిళా మోర్చా అద్యక్షురాలు అజ్మీర సుమలత,లను ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని పెర్కోన్నారు. ఈసందర్బంగా ఎంపికైన మండల కమిటి మాట్లాడుతు పార్టి నిబంధనలకు కట్టుబడి ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. బూత్‌స్థాయి నుండి పార్టి మరింత బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కమిటిలో ఎంపికైన వారితో పాటు పార్టి కార్యకర్తలు, తదితరులున్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన బుస్సారి నిర్మల- తిరుపతి దంపతుల కుమార్తె సిందూజ వినయ్‌కుమార్‌ల వివాహానికి గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నాయకులు రాంరెడ్డి రాంరెడ్డి, చెన్నూరి కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన కామ సోమలక్ష్మి, కేశవకుమార్ దంపతుల కుమార్తె మమత-మహిపవన్‌ల వివాహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామ శోభన్‌బాబు, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎర్రల్ల బాబు, తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జీవితం జీవించడానికే

## -ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పరికిపండ్ల అశోక్

మరిపెడ,మార్చి28,ప్రభాతవార్త




జీవితం ఉన్నది జీవించడానికేనని ఆత్మహత్యలకు పాల్పడవద్దని కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పెర్కొన్నారు. గురువారం మరిపెడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యాప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని తనకు ఎవరు లేరనే ఆగదాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. మరిపెడ ఎస్సై తహెర్‌బాబా మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషిచేస్తూ ఇప్పటివరకు 28మందిని కాపాడడం అభినందనీయం అన్నారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నవారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదురిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. సెకండ్ ఎస్సై గంద్ర సంతోష్, ఆరోగ్యమిత్ర సూరత్, చలమల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేయెద్దు

మరిపెడ,మార్చి28,ప్రభాతవార్త

నిత్యం ప్రజల మద్య ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి అని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కాంగ్రెస్ పాటుపడుతుందని నేడు ఎమ్మెల్యే పాలనలో బూత్‌స్థాయి కార్యకర్తలకు కూడా పనులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల కోసం ఆహర్నిషలు పనిచేస్తున్న ఎమ్మెల్యేపై తప్పుడు కథనాలు రాయడం మానుకోవాలని అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారని అక్కసుతో ఇలా రాయిస్తున్నారని ఎమ్మెల్యేపై వచ్చిన కథనాన్ని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనపై అసత్య ఆరోపణలు చేస్తూ కథనం రాసిన వారిపై చట్టరిత్యా, న్యాయశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

మరిపెడ,మార్చి28,ప్రభాతవార్త



నేటి యువత, యువకులు స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కాంప్లెక్స్ లో మండలంలోని వీరారం గ్రామానికి చెందిన మామిడాల మునేష్ అనే యువకుడి సాగర్ మెన్స్ బ్యూటి పార్లర్ అండ్ హెయిర్ స్టైల్ షాపును మరిపెడ ఎంపిపి గుగులోతు అరుణరాంబాబుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధిమార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబానికి ఆసరాగా నిలువాలన్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాఉట చేసుకొని పలువురికి ఉపాధి కల్పిండంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో కేలోతు హరినాయక్, బిఆర్ఎస్ నాయకులు అజ్మీర హరినాయక్, జర్పుల కాలునాయక్, బొల్లం నర్సయ్య, శ్రీను, ముఖేష్, గంధసిరి కృష్ణ, గుండగాని సుందర్, చంద్రయ్య మహిపాల్, మామిడాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఆలయ హుండి లెక్కింపు

కురవి,మార్చి28,ప్రబాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ హుండిని గురువారం లెక్కించినట్లు దేవిదాయ డివిజన్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత తెలిపారు. ఆలయానికి భక్తులు హుండిల ద్వారా ది.02-03-2021 నుండి 27-03-2024 వరకు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగిందన్నారు. స్వామివారి హుండి లెక్కించగా రూ.15,90,693 రూపాయలు రాగా అమ్మవారి హుండిలో 5,56,450 రూపాయలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి, అర్చకులు, సిబ్బంది, సేవా సంస్థకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

# గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులు పవిత్రంగా భావిస్తారు

## -నేడే గుడ్‌ఫ్రైడే

మహబూబాబాద్,మార్చి28,ప్రభాతవార్త

నేడు గుడ్‌ఫ్రైడేని క్రైస్తవులు జరుపుకుంటారు. ఏసుక్రీస్తును శిలువ వేసిన జ్ఞాపకార్థంగా క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే రోజును పవిత్రంగా భావించి వేడుకలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా గురువారం క్రిస్టియన్ సౌషల్‌కుమార్ వార్త దినపత్రిక విలేఖరితో మాట్లాడుతూ క్రీస్తు మరణం నిమిత్తం క్రైస్తవులు చర్చికి వెల్లి సంతాపం వ్యక్తం చేస్తారన్నారు. ఏసుక్రీస్తు చివరిసారిగా చేసిన విందును గుర్తుచేసుకుంటూ ఈమాసంలో క్రైస్తవులు ఉపవాసాలు చేస్తారని తెలిపారు. చర్చిలో పాస్టర్లు ఏసుక్రీస్తును ఎలా శిల వేశారో క్రైస్తవులకు సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు కీర్తనలను పాడుకుంటూ ఏసును స్మరించుకుంటారు. కొందరు తమ పూర్వికుల సమాధుల వద్దకు వెళ్లి క్యాండిల్స్ వెలిగించి సంతాపం వ్యక్తం చేస్తారు. ఈ గుడ్‌ఫ్రైడేను భారతదేశంలో కాకుండా వివిధ దేశాల్లో కూడా ఘనంగా జరుపుకుంటారు. యేసుక్రీస్తు మరణాంతరం ఆయన తిరిగి లేచారని ఈ సందర్భంగా వచ్చే ఈస్టర్ ఆదివారికి మూడు రోజుల ముందు వచ్చే శుక్రవారం రోజున గుడ్‌ఫ్రైడే నిర్వహించుకుంటామన్నారు. ఆనాడు యేసుక్రిస్తును తీవ్రంగా కొట్టి జివించి ఉండగానే శిలగా వేయడంతో 6గంటల పాటు బాధను అనుభవించి తుదిశ్వాస విడిచారని చెప్పుకోవడం జరుగుతుందన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**నెల్లికుదురు/ఇనుగుర్తి, మార్చి 28, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాల్లో గురువారం ఆకస్మిక పర్యటను నిర్వహించారు.పర్యటనలో భాగంగా తాగునీరు,10వ తరగతి పరీక్షల నిర్వాహణ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,తహశీల్దార్ కార్యాలయాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాల్లో ప్రజలకు ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఇనుగుర్తి,నెల్లికుదురు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సేవలు అందించాలని,వైద్య సేవల్లో సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అయా మండలాల్లోని కేజీబీవిలను సందర్శించి విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించేందుకు సౌకర్యాలను కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అయా మండలాల్లోని తహశీల్దార్ కార్యాలయాలను సందర్శించి రికార్డుల నిర్వాహణపై పలు సూచనలు,సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,డిపిఓ హరిప్రసాద్,జడ్పి సిఈఓ రమాదేవి,ఈఈ మిషన్ బగీరథ ఇంట్రా గ్రిడ్ క్రిష్ణారెడ్డి,సురేందర్,జిల్లా అధికారులు డిఈ,ఏఈలు పాల్గొన్నారు.



# అడుగంటుతున్న భూగర్భ జలాలు

## ఎండిపోతున్న పంటపొలాలు,ఆందోళనలో అన్నదాతలు

**నర్సింహులపేట, మార్చి 28, ప్రభాతవార్త**

గతంలో ఎన్నడూ లేని విధంగా భూగర్భ జలాలు ఒకేసారి అడుగంటి పోతుండటంతో రైతులు సాగు చేసిన వరి మొక్కజొన్న,పంటలు సాగునీరు లేక ఎండిపోతున్నాయి.మండలంలోని 22గ్రామపంచాయలు,96తండాల్లో పూర్తిగా వ్యవసాయ ఆధారిత జీవనంతో ప్రజలు జీవిస్తుంటారు.మండలంలోని బావుల ద్వార,చెరువుల ద్వార ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో సుమారు 5వేలకు పైగా వరి,1వేయికి పైగా మొక్కజొన్న పంటను సాగుచేశారు. సాగుచేసిన పంటలు భూగర్భ జలాలు ఒక్కసారిగా ఎండి పోవడంతో పంటలకు తడిలేకుండా ఎండిపోతున్నాయి.మండలంలోని ఆకేరువాగు ప్రాంతమైన కౌంసల్యదేవిపల్లి, రామన్నగూడెం,అక్కిరాల జయపురం ఆకేరువాగు పరివాహక ప్రాంతాలు కావడంతో రైతులు వరిపంటను విస్తృతంగా సాగు చేశారు.వరిపంట సాగుచేసే కాలంలో ఆకేరువాగు జలమయం కావడం,మిర్చిపంటకు అగ్గితెగులు,ఆపరాలు సాగుచేస్తె కోతుల బెడద ఎక్కువకాడంతో రైతులు ఈసారి వరిపంటవైపు ఎక్కువ మొగ్గు చూపారు.తీరపంట పొట్టదశకు వచ్చే సమయానికి ఆకేరువాగు ప్రాంతం బావుల్లో భూగర్భ జలాలు ఇంకిపోవడంతో పంటలు ఎండిపోయి రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని,వచ్చిని పంటపొలాలు చూస్తుండగా సాగునీరు లేక ఎండిపోతుండటంతో గుండెలు తర్కుబొతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమపంటలను సాగునీరు అందించాలని రైతులు వేడుకుంటున్నారు.





# ఐటిడిఏ పనులన్ని ఇంతేనా..?

**కోట్ల నిధులు కొల్లగొడుతున్న ఆశ్రమ స్కూల్‌లలో పనులు**
**అసంపూర్తిగానే రూ.60లక్షలతో అదనపు గదుల భవనం**
**కలయాపనలో ఆదివాసీ బాలికల కళాశాల భవనం**
**మరో 9 స్కూల్‌లలో చెక్‌పోస్టుల పనులు**
**ప్రాజెక్టు అధికారి, ఇంజనీరింగ్ ఈఈలు ఆరాదీస్తే వెలుగులోకి ..**

**మేడారం, ప్రభాతవార్త :**

ఐటిడిఏ పనులన్ని ఇంతేనా అని గిరిజన సంఘాలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయిలోని గిరిజన ఆశ్రమ స్కూల్‌లో 5 సంవత్సరాల కిందట అదనపు గదుల భవనాన్ని రూ.80లక్షలతో పనులు చేపట్టి వదిలివేశారు. అది అసంపూర్తిగానే మిగిలింది. ఇప్పుడే ఆశ్రమ స్కూళ్లలో పిల్లలు బయటకు వెళ్ళకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నారు. గదులు, గోడ నిర్మాణాలకు రూ.12.5లక్షలు వెచ్చించారు. ఈ విధంగా 9 ఆశ్రమ స్కూల్‌లలో చెక్‌పోస్టులను పనులు ఉన్నాయి. సుమారు రూ.కోటిపైనే పైసలు ఖర్చు చేస్తున్నారు. ఈ పనులు సంవత్సరం కాలం పాటు పనిచేస్తాయి. ఆ తరువాత నిరుపయోగంగా మిగులుతాయి. ఈ పనులన్ని ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారి ఈఈ పర్యవేక్షణలో నడుస్తున్నాయి. పర్సంటేజీల్లో పనులు చేపట్టి కాంట్రాక్టర్‌లకు ఇస్తున్నారు. ఆడుతూ, పాడుతూ నాణ్యత లేకుండా చేస్తున్నారు. ఈ పనులన్ని కట్టడం, వదిలివేయడం అధికారులకు పరిపాటిగా మారింది. పనుల పేరుతో కోట్లాది నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రాజెక్టు అధికారి పరిశీలన చేస్తే అవినీతి పనులన్ని వెలుగులోకి వస్తాయని అంటున్నారు.

**సమస్యలతో విద్యార్థులు సతమతం ..**

తాడ్వాయిలోని కళాశాల విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆశ్రమ స్కూల్ ఆవరణలో కళాశాల బాలికలకు అదనపు గదుల భవనం పూర్తి అయ్యింది. ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు సంబంధించినవి ఇవ్వకపోవడంతో ఇటు విద్యార్థులు, అటు డబ్బులు రాక కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఈఈ నిర్లక్ష్యాన్ని ఎండగడితేనే బాగుంటుందని అంటున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు నిద్రమత్తును విడిచిపెట్టి పనులను తొందరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నారు. వచ్చే వర్షాకాలం రెండు నెలల్లో పనులు పూర్తి చేయకపోతే వచ్చేకాలం ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆ తరువాత విద్యార్థులు బయట వరండాలోనే తరగతుల నిర్వహణ ఉంటుంది.





# పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతా

**చంద్రుగొండ, మార్చి 28 - ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని పేదల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. చంద్రుగొండలో నిరుపేద చర్మకార్మికుడు మిర్యాల నాగులును ఆత్మీయంగా పలకరించి ఆయనతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాల్యతండాలో కోదండ రామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. మంగయ్యబంజర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న ఓ రైతును పరామర్శించారు. రేపల్లెవాడ పంచాయతీలోని శ్రీరాంపురంలో నిర్మించిన చేతిపంపు డైరెక్టు పంపింగ్ సిస్టం బోరు బావులను ప్రారంభించారు. సమస్యలుంటే ప్రజలు నేరుగా చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సారేపల్లి శేఖర్, దారం గోవిందరెడ్డి, కేశబోయిన నర్సింహారావు, ఎండీ ఇమ్రాన్, ఫజల్‌భక్ష్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

**నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి, పెద్దవంగర, చిన్నగూడూరు**

# హుండి లెక్కింపు



**నర్సింహులపేట, మార్చి 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో గురువారం భక్తులు సమర్పించిన కానుకుల హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ.....ఆలయంలోని మొత్తం 5 హుండిలను లెక్కించగా రూ.96వేల 625లు జమకావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకురాలు నందన కవిత,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,అర్చకులు నందనాచార్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం బార్ అధ్యక్షుడిగా లక్కినేని



**కొత్తగూడెం లీగల్, మార్చి 28 - ప్రభాతవార్త:**

జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణకు 108 ఓట్లు పోలవగా అనుబ్రోలు రాంప్రసాదరావుకు 102, టి.శివారెడ్డికి 10 ఓట్లు, ఎన్‌వీ రాజేష్‌కు 3 ఓట్లు, ప్రధాన కార్యదర్శి పదవికి ఎంఎస్‌ఆర్ రవిచంద్రకు 173 ఓట్లు రాగా పి.శ్రీనివాసరావుకు 50 ఓట్లు పోలయ్యాయి. 123 అధిక ఓట్లు రాగా ఎంఎస్ఆర్‌రవిచంద్ర గెలుపొందారు. మహిళా రిప్రజెంటేటివ్ పోటీలో నల్లమల ప్రతిభ 141 ఓట్లతోగెలిచారు. బార్ అధ్యక్షుడిగా లక్కినేని సత్యనారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల అధికారిగా పలివెల గణేష్‌బాబు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా గాదె సునంద, పాండురంగ విఠల్, షేక్ అంకుష్‌బాషలు వ్యవహరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు లక్కినేని గెలుపై హర్షం వ్యక్తం చేశారు.

# ముగిసిన ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్

**కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 28 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ గ్రౌండ్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 2024 ఛాంపియన్ కప్‌లో భాగంగా నిర్వహించిన పోటీలు గురువారంతో ముగిశాయి. మొదటి బహుమతి భద్రాచలం ఫ్రెండ్స్ 11 టీమ్‌కు రూ.30 వేలు నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన రామవరం సాధన టీంకు రూ.20 వేలు నగదు బహుమతిని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున్, వీరస్వామి, తోటరాజు, రాకేష్, తరుణ్, రాజేష్, వసీం, నవీన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన కనకదుర్గా మహంకాళి మహాలక్ష్మి మహా సరస్వతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, వార్డు ఇంచార్జి ఐల వెంకన్నగౌడ్, శేఖర్, పాండు, కోల నాగరాజు, సత్యంయాదవ్, అంజనేయులు, పులినాయక్, దేశిరామ్‌నాయక్, వార్డు యువకులు, మహిళలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంచాలి

### రీజనల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త



ప్రధానమంత్రి ఉచ్చత్ సర్వశిక్ష అభియాన్ పథకం కింద ప్రత్యేక నిధులు పొందిన కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాధాన్యత పెంచేలా విద్యార్థుల నమోదును పెంచాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.యాదగిరి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలను అయన సందర్శించి మాట్లాడారు. పథకం కింద రూ.5కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలతో కళాశాల కొత్త భవనం నిర్మించనుననట్లు పేర్కొన్నారు. అనంతరం డైరెక్టర్ యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బిక్షమయ్య, నోడల్ ఆఫీసర్ రామిరెడ్డి, ఎన్‌సిసి కో-అర్డినేటర్ నర్సింగ్ కోటయ్య, బోధన సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 28 ప్రభాతవార్త

పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల కోసం 2012నుండి అనేక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్న అంబేద్కర్ ఆశయసాధన కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బి.సైదానాయక్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో అంబేద్కర్ ఆశయసాధన కేంద్రం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, టిఎస్ ఆర్టీసి ప్రవేశానికి అందిస్తున్న ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్‌రావు, నందిపాటి సైదులు, కస్తాల సునీల్‌కుమార్, దేవుడు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, శేషగిరి, ప్రసాద్, దీనారాణి, శేఖర్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, మున్నీబేగం, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 30న బహిరంగ వేలం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఈనెల 30న కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, పూలు, పండ్లు, స్వామివారికి భక్తులు సమర్పించు వస్త్రాలు సేకరించు హక్కు, కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కునకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ కింద రూ.3 వేలు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## బాధలోనూ పరీక్ష రాసిన బాలిక

పెన్‌పహాడ్,28మార్చి,ప్రభాతవార్త:

కన్నతండ్రి మృతి చెందిన బాధలో కూడా బాలిక పదవ తరగతి పరీక్ష వ్రాసిన సంఘటన మండల పరిధిలోని పొట్ల పహాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లంల మల్లయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. పదవ తరగతి చదువుతున్న ఆయన కుమార్తె నవ్య తండ్రి మృతి చెందిన బాధలో కూడా బాధను దిగమింగుకొని అన్నా బ్రిడ్జి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన పరీక్ష కేంద్రంలో సామాన్యశాస్త్రం పరీక్షను రాసింది.

## దేశ భవిష్యత్ యువత చేతుల్లో, సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని జడ్పిసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓటర్ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ యువత తమ ఓటుహక్కు వినియోగించుకోవడంతో పాటు తల్లిదండ్రులు బంధుమిత్రులకు ఓటు ప్రాధాన్యత వివరించి ఓటు నమోదు చేసేలా చైతన్య పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రాఘవరావు, మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్, అంబటి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మీనా ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, డివిజనల్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక సేవలతో భగవంతుని కృపను పొందవచ్చు

త్రిపురారం,28మార్చి,ప్రభాతవార్త:




ప్రజలు యాంత్రికమైన తమ దైనందిన కార్యక్రమాలను చేసుకోవడంతోపాటు తరచూ ఆధ్మాత్మిక కార్యక్రమాలలో పాల్గొని మానసిక ఉల్లాసంతోపాటు భగవంతుని కృపకు పాత్రులు కావచ్చని సంకీర్తన రాష్ట్ర కార్యదర్శి సుధారాణి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో నియోజకవర్గ స్థాయి 3 రోజుల సంకీర్తన భజన కార్యక్రమాన్ని ఆమెప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రిపురారం, అడవిదేవులపల్లి, హాలియా మండలాలకు చెందిన 24 సంకీర్తన భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని, అందులో భాగంగానే భజన సంకీర్తన కార్యక్రమ ప్రారంభం రోజున 8 భజన బృందాలు పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమాన్ని దాతలు, ఔత్సాహికులు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మాజి ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మార్తి భరత్‌రెడ్డి ,కర సేవకులు కర్రా జానకిరామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, పుర ప్రముఖులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గంగాభవాని ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

త్రిపురారం,28మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని రాజేంద్ర నగర్, అల్వాల్‌పాడు గ్రామాలలో యాదవుల ఆరాధ్య దైవం గంగాభవాని అమ్మవారి నూతన దేవాలయ విగ్రహప్రతిష్టాన మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 29 నుండి ఎప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి యాదవ సంఘం సభ్యులు తెలిపారు. గురువారం స్థానికంగా ఆలయ నిర్మాణ దాత, అల్వాల్‌పాడ్ తాజా మాజి సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, జానకి దంపతుల, సోదరుల సహకారంతో నిర్మించిన ఈ ఆలయంలో పోతురాజు విమాన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ కొంకపాక రాధా కృష్ణమూర్తి పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మద్య కార్యక్రమం ప్రారంభం శుక్రవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనం, దీక్షాధారణ, వాస్తు ,క్షేత్రపాలక నవగ్రహ, చతుషష్టిచ ప్రధాన హోమాలు, తదితర పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

మఠంపల్లి మార్చి 28 ప్రభాతవార్త

మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిపాటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అతని ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపుదాసు మహేష్‌గౌడ్ అతన్ని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట కరె ్న వెంకటేశ్వర్లు, నందిపాటి చంద్రయ్య, కస్తాల గోపయ్య, వల్లపుదాసు జోషు, ఎర్రమళ్ల కాశి తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ముమ్మరం చేయాలి

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



45 వేల ఎకరాల అదనపు ఆయకట్టు స్థిరీకరణకు చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్రచెరువులను గోదావరి జలాలతో నింపి 12 చెరువులకు జలాలను అందించి సాగు నీరు అందించే ప్రక్రియపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, మెగా కంపెనీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మహదేవపూర్ మండలం, బీరసాగర్ వద్ద గోదావరి నుండి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి నుండి మందిరం చెరువు, ఎర్ర చెరువుల నుండి కొత్త చెరువు, గారేపల్లి చెరువు, ఎల్లపూర్, పోలారం, కొత్తపల్లి తండా, కొత్తపల్లి చెరువు, రుద్రారం చెరువు, ధన్వాడా చెరువు, ఆదివారం పేట చెరువు, గుమ్మళ్లపల్లి చెరువు, వీరాపూర్ చెరువు మరియు గూడూర్ చెరువులకు నీరు అందించడం ద్వారా 45 వేల ఎకరాలు అనదంగా సాగులోకి వస్తుందని తెలిపారు. మహాదేవపూర్ వద్ద మందిరం చెరువుకు పైపు లైను వేసేందుకు అడ్డంకిగా ఉన్న 19 గుంటల స్థల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బీరసాగర్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ కు నీళ్ల మళ్ళించడానికి చేపట్టనున్న పనులు 2 నెలలో పూర్తి చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ఆర్థికపరమైన ప్రణాళికలు చాలా ముఖ్యమని అన్నారు. పనుల్లో ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులు రాకుండా చర్యలు చేపట్టాలని, మెగా అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గారేపల్లి వద్ద చేపట్టిన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేసేందుకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం జరగకుండా సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు ప్రాంభమేతే పరులు పూర్తి చేయడానికి ఆటంకం కలుగుతుందని అందువల్ల మే 20వ తేది వరకు నిర్దేశించిన లక్ష్యం మేర పనులు పూర్తి చేయాలన్నారు. జరుతున్న పనులపై ప్రతి రోజు నివేదికలు అందజేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువులు బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులు అలాగే భూ సేకరణ ప్రక్రియకు ప్రతి పాదనలు అందజేయాలని అన్నారు. పంట కాలువులు నిర్మాణానికి అవసరమైన భూమి కొరకు భూ సేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రతి పాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అలాగే గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న గూడూరు, వీరాపురం, రుద్రారం, చెరువు మరమత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈ ఈ లు యాదగిరి, తిరుపతి, విద్యుత్ శాఖ ఎస్ మల్లుర్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలి

*మొదటి పేజీ తరువాయి :*



ఎన్నికల విధులను సంబంధిత నోడల్ అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో అవగాహన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ ఫ్లెక్సీలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందని, మాక్ పార్లమెంట్ పోలింగ్ విధానాన్ని నిర్వహించి ఎన్నికలపై యువతకు అవగాహన పరుస్తున్నామన్నారు. మహిళల్లో చైతన్యం కొరకు రంగోలి, క్విజ్, ఫైవ్‌కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, వాహనాలను క్షుణ్ణంగా తనఖీ చేయడం జరుగుతుందన్నారు. ఒక వారంరోజులలోనే ఐదు ఎఫ్‌ఐఆర్‌లు బుక్ అయ్యాయని, తరిగొప్పుల వద్ద రెండు లక్షల నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు. 10లక్షల విలువగల లిక్కర్ సీజ్ చేయడం జరిగిందని, కంప్లైంట్ సెల్ ద్వారా 166ఫిర్యాదులను స్వీకరించి 141ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఈవీఎంల క్లోజింగ్, ఓపెనింగ్‌లను చేపట్టాలని అధికారులకు సూచించారు. సి-విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్స్ నమోదు చేస్తున్నామన్నారు. సువిధ యాప్ ద్వారా సమావేశాలకు, ర్యాలీలకు అనుమతులు ఇస్తున్నామన్నారు. ఎన్నికలలో పనిచేసే అధికారుల ఫోన్ నెంబర్లతోపాటు వైద్యం, శానిటేషన్, ఎలక్ట్రిసిటి సంబంధిత సిబ్బంది ఫోన్ నెంబర్లను కూడా స్మాల్ బుక్ లెట్‌గా ముద్రించి అందచేయాలన్నారు. అధికారులందరూ పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో ముందుకు పోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా, నియోజకవర్గ నోడల్ అధికారులు తహసీల్దార్లు ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై కఠినంగా ప్రవర్తిస్తే చట్టరీత్య చర్యలు తప్పవు

**-అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప**

*జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :*




పిల్లలపై ఎవరైనా కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప తెలిపారు. గురువారం జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ, బాలసదన్ చిల్డ్రన్ హోమ్ నందు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప హాజరై బాలల హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. ఈసందర్భంగా బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంగ ఉండాలని, చక్కగా చదవాలని, పిల్లలపై ఎవరైనా కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీస ుకుంటామని తెలిపారు. బాలికలతో అనేక విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి భోజనవసతులు ఎలా ఉన్నాయని పరిశీలించారు. కిచెన్, వారి బాలికల వసతి రూమ్‌లను, సీసీకెమెరాలు పరిశీలించారు. అక్కడి బాలికలకు ఏదైనా సమస్యలు వస్తే వారి తల్లిదండ్రులకు గానీ ఉపాధ్యాయులకు గానీ ఇద్దరికి తెలియచేయాలని, సమస్యలు ఉంటే జడ్జి కి తెలియచేయాల్సిందిగా, మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటామని సూచించారు. అనంతరం బాలసదన్‌లో ఉన్న బాలికలు చక్కటి పాటలు పాడి వినిపించగ బాలికలకు బిస్కెట్స్, ఐస్‌క్రీమ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీపతోపాటు బాలసదన్ ప్రిన్సిపాల్ కె.వెరోనిక, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంధ్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఇ.జోత్స్న, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిపోయిన మిర్చి ధర

*మొదటి పేజీ తరువాయి :*



వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధర తగ్గిపోయింది. రేటు తగ్గిపోవడంతో రైతులు తెచ్చిన కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేస్తున్నారు. గురువారము మిర్చి రేట్లు క్వింటా ధర కింది విధంగా నమోదు అయ్యాయి. తేజ మిర్చి కొత్త రకం 18,500, 341 రకం, మిర్చి 17,000, వండర్ హాట్ కొత్త మిర్చి రకం 15,000, దీపిక మిర్చి 12,000, టమాటో రకం మిర్చి 28000, పలికిందని మార్కెట్ కార్యదర్శి సంగయ్య తెలిపారు.

# త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలి

*మొదటి పేజీ తరువాయి :*

వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. గురు వారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాలు త్రాగునీటి వనరులు ఉపయో గించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయా శాఖల సంబందిత అధికారులు సమ న్వయంతో ప్రణాళిక రూపొందించా లన్నారు. త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నచోట ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో త్రాగునీటి సమస్య అధిగమించడానికి ఇతర త్రాగునీటి వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, డిపిఒ హరిప్రసాద్, జెడ్పీసీఈవో రమాదేవి, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ కృష్ణారెడ్డి, సురేందర్, జిల్లా అధికారులు, డిఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న
# పదోవతరగతి పరీక్షలు

*మహబూబాబాద్,మార్చి 28,ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంతో పాటు మండలాల్లోని పరీక్షా కేంద్రల్లో పదొవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. గురువారం 49సెంటర్‌లలో జరిగిన పరీక్షల్లో 8194మందికి గాను 8178మంది విద్యార్థులు హాజరు కాగా 16మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు 184మందికి గాను 160మంది విద్యార్థులు హాజరుకాగా 24మంది గైర్హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్‌లోని 4సెంటర్‌లలో జిల్లా అబ్జర్వరన జాయింట్ డైరెక్టర్ పి రాజీవ్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. 29 శుక్రవారం పరీక్ష లేదని 30వ తేది శనివారం సోషల్ స్టడిస్ పరీక్ష ఉం టుందని తెలిపారు. వారి వెంట ఎసిజిఈ మందుల శ్రీరాములు ఉన్నారు

## ములుగు పోలీస్ స్టేషన్‌ను
# తనిఖీ చేసిన ఎస్పీ

*ములుగు, మార్చి 29, ప్రభాతవార్త :*

ములుగు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శబరీష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల తేదీలు ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగింది. గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున స్థానిక పోలీస్ స్టేషన్‌లో గల లైసెన్స్ ఆయుధాలను ఆధీనంలోకి తీసుకోవాలని, బెల్ట్ షాపులను మూసివేయాలని తెలియజేశారు. ఎవరైనా రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఇది అధికారులకు సైతం వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ములుగు డీఎస్పీ రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

